www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
26.07.2024
సంపుటి:2 సంచిక:282

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## బడ్జెట్ గాడిద గుడ్డులా ఉంది



- ఆరు గ్యారెంటీలకు ఈ నిధులు సరిపోతాయా?
- బడ్జెట్ పత్రమా? లేక అప్పుల చిట్టానా? అర్థం కావడం లేదు
- రైతు భరోసా .. 500 బోనస్ ఎప్పుడు చెల్లిస్తారు?
- ఇందిరమ్మ ఇండ్లు, ఆరు గ్యారెంటీలకు నిధులేవి?
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

..మిగతా 2 లో

# తెలంగాణ బడ్జెట్ @ రూ.2,91,159కోట్లు

- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి భట్టి
- బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది
- డిప్యూటీ సీఎం భట్టి విమర్శలు
- మొత్తం బడ్జెట్- 2,91,159 కోట్లు
- రెవెన్యూ వ్యయం - 2,20,945 కోట్లు
- మూల ధన వ్యయం - 33,487 కోట్లు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఇవాళ అసెంబ్లీ ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2024 సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరిలోనే బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సి ఉన్నప్పటికీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తీసుకొచ్చారు. పూర్తిస్థాయిలో ఆర్థిక వనరులపై పట్టు లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల వివరాలు తెలియాల్సి ఉన్నందున అప్పట్లో ఆ నిర్ణయం తీసుకున్నారు. ఈ మధ్యనే కేంద్రం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులను బేస్ చేసుకొని ఇప్పుడు బడ్జెట్‌ను రూపకల్పన చేశారు. మొత్తం రూ.2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. 'ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే కలలు సాకారమవుతాయని సుదీర్ఘ కాలం ఉద్యమించారు. వారి ఆవేదన గుర్తించి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత దశాబ్ది కాలంలో పురోభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. గత పాలకులు అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజల సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి ఉన్న 77 వేల కోట్ల రూపాయల అప్పు... ఆరు లక్ష 71వేల 750 కోట్లకు చేరింది.' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 'గత పాలకులు తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా సాగునీటి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అవినీతి సొమ్మును ఏ కాల్వల ద్వారా పారించాలని గత పాలకులు పని చేశారు. దీంతో మన నీళ్లను మనం సమర్థంగా ఉపయోగించుకోలేకపోయాం. దీన్ని సరిదిద్దేందుకు ఈసారి నిధులు కేటాయించాం. అప్పులు పెరగడంతో రాష్ట్ర ఆర్థిక స్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సొంత జాగీరులా మార్చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. రాష్ట్రం ఏర్పడే నాటికి పరిపుష్టిగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చేశారు. ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు ఇవ్వలేకపోతున్నాం. వాళ్లే కాకుండా ప్రభుత్వ పథకాలపై ఆధారపడిన వాళ్లు కూడా ఇబ్బంది పడుతున్నారు.' అని భట్టి పేర్కొన్నారు.

### కేటాయించిన నిధులు కోట్లలో

| | | |
|---|---|---|
| 1 | వ్యవసాయ రంగం | 72,659 |
| 2 | నీటిపారుదల రంగం | 22,301 |
| 3 | విద్యా రంగం | 21,292 |
| 4 | వైద్య ఆరోగ్య రంగం | 11,468 |
| 5 | పారిశ్రామిక రంగం | 2,762 |
| 6 | ఐటీ అభివృద్ధి కోసం | 774 |
| 7 | స్త్రీ శిశు సంక్షేమ | 2736 |
| 8 | విద్యుత్ రంగం | 16,410 |
| 9 | హార్టీకల్చర్- ఆయిల్ పామ్ సాగు | 737 |
| 10 | పశు సంవర్థక రంగం | 1980 |
| 11 | ప్రజాపంపిణీ వ్యవస్థ | 3836 |
| 12 | పంచాయతీరాజ్ -గ్రామీణాభివృద్ధి | 29,816 |
| 13 | హైదరాబాద్ నగరాభివృద్ధి | 10,000 |
| 14 | రీజనల్ రింగ్ రోడ్ | 1525 |
| 15 | ఎస్సీ సంక్షేమం | 33,124 |
| 16 | ఎస్టీ సంక్షేమం | 17,056 |
| 17 | మైనార్టీ సంక్షేమం | 3,003 |
| 18 | బీసీ సంక్షేమం | 9,200 |
| 19 | అడవులు పర్యవరణ రక్షణ రంగం | 1,064 |
| 20 | శాంతి భద్రతలు | 9,564 |
| 21 | రోడ్లు, భవనాలకు | 5,790 |



## బడ్జెట్ అంతా మోసం

- ఆసరా పింఛన్ల ప్రస్తావనేది?
- డ్వాక్రా రుణాలకు కేటాయింపులేవి?
- మహిళలకు ఇస్తామన్న రూ. 2500 జాడేది?
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
బడ్జెట్ మొత్తంలో ఆసరా పెన్షన్ల ప్రస్తావనే లేదని కిషన్ రెడ్డి అన్నారు. పింఛన్లు పెంచుతామని మోసం చేశారని మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని.. కానీ బడ్జెట్‌లో ఆ ఊసే

..మిగతా 2 లో



## రెండు రోజులు భారీ వర్షాలు

- తెలంగాణకు వాతావరణ శాఖ అలర్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షా లు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద అల్పపీడనం ఏర్పడి, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతుందని తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర తెలంగాణ పరిధిలో భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షా లు కురుస్తాయని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షా లు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కాగా, రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుంచి గురువారం వరకు సాధారణం కంటే 30 శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం వరకు 312.2 మి.మీ. సాధారణ వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా.. ఇప్పటివరకు 407.3 మి.మీ. వర్షపాతం నమోదైంది.

## బడ్జెట్ పై రాష్ట్ర ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం

- మేం రెండు పంటలకు రైతు బంధు ఇచ్చాం
- ఇప్పుడు రైతు భరోసాకు కేటాయింపులేవి?
- ప్రజల ఆశలపై బడ్జెట్ నీళ్లు
- ఒక్క కొత్త పథకమైనా ప్రకటించారా?
- అసలు మీకంటూ ఓ పాలసీ ఉందా?
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. "భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు.. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం. దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని బడ్జెట్ చూసిన తర్వాత అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు" అని కేసీఆర్ విమర్శించారు.

## కాళేశ్వరంపై విషం కక్కుతున్నారు

- రైతులు ఆందోళన చెందుతున్నారు
- అయినా వాటర్ పంపింగ్ చేయడం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కన్నెపల్లి బరాజ్ ను పరిశీలించిన బీఆర్ఎస్ బృందం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**
ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగిన చిన్న సంఘటనను భూతద్దంలో కాంగ్రెస్ నేతలు చూపుతున్నారని విమర్శించారు. కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నా డ్యాంల పరిశీలన చేస్తున్నామని వివరించారు. రైతులు ఆందోళన చెందితే ఇంకా ఎందుకు పంపింగ్

..మిగతా 2 లో



## మాకు సీట్లు ముందే కేటాయించండి

- పార్లమెంటు ఎన్నికల్లో ఎంతో నష్టపోయాం
- అమిత్ షాతో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్
- ఆ వెంటనే ప్రధాని మోడీతో చర్చ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
మహారాష్ట్ర అంసెబ్లీ ఎన్నికలకు మరికొద్ది నెలల్లో నగారా మోగనుంది. అలాంటి వేళ.. ఆ రాష్ట్రంలోని ఎన్డీయే ఎంపీలతో ప్రధాని మోదీ గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై వారితో ప్రధాని మోదీ చర్చించినట్లు తెలుస్తుంది. మరోవైపు ఎన్సీపీ (అజిత్) అధినేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు.

**అమిత్ షాతో అజిత్ భేటీ.. ఆ కొద్ది గంటలకే..**
ఆ కొద్ది గంటలకే ఎన్డీయే ఎంపీలతో ప్రధాని మోదీ ఇలా సమావేశం

..మిగతా 2 లో



# కాళేశ్వరంపై విషం కక్కుతున్నారు

మొదటిపేజీ తరువాయి

చేయడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కన్నెపల్లి వద్ద పంపులు ఆన్ చేస్తే అన్ని ప్రాజెక్టులు నీటితో నింపవచ్చని అన్నారు. మేడిగడ్డ కొట్టుకు పోతుందని చేసిన ప్రచారం వట్టిదేనని తేల్చిచెప్పారు. శాసనసభ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని అన్నారు. రేపు కన్నెపల్లి, మేడిగడ్డ బారేజిని సందర్శిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా.. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు ఈరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వారు బయలుదేరారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లారు. కాసేపటి క్రితమే ప్రాజెక్ట్ వద్దకు చేరుకున్నారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా LMD రిజర్వాయర్ సందర్శించారు. అనంతరం గురువారం రాత్రి రామగుండంలో బీఆర్ఎస్ నేతల బృందం బస చేయనున్నారు. శుక్రవారం (రేపు) 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీలను వారు సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ నేతలు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలోనూ బృందం పర్యటనకు వెళ్లనుండటంతో రాజకీయంగా ఆసక్తి వాతావరణం నెలకొంది.

**బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నల వర్షం**

మరోవైపు.. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించిందిని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కరీంనగర్ జిల్లాకు ఎన్ని టీఎంసీల నీటిని రైతులకు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. BRS నాయకులు తమ జిల్లాలో ఉన్న లోయర్, మిడ్ మానేరు డ్యామ్ పరిశీలనకు వెళ్తున్నారని తెలిపారు. 2టీఎంసీల నీటి కోసం తీసుకున్న ప్రణాళిక ఎందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు కాలేదని ప్రశ్నించారు. ఈరోజు(గురువారం) సెక్రటేరియట్ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రెండు టీఎంసీల నీరు రాలేదు కానీ రూ. 2 వేల కోట్లతో మూడో టీఎంసీ నీటి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

# బడ్జెట్ అంతా మోసం

మొదటిపేజీ తరువాయి



ఎత్తలేదని అన్నారు. దళిత సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ.21,072 కోట్ల నుంచి రూ.7,638 కోట్లు తగ్గిపోయిందని, గిరిజన సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ. 4,365 కోట్ల నుంచిరూ. 3,969 కోట్లకు తగ్గిపోయిందని తెలిపారు. మొత్తం ప్రపంచం ఏమైపోయినా ఫర్వాలేదు.. కానీ మైనారిటీల సంతుష్టీకరణ మాత్రమే మాకు కావాలనే కాంగ్రెస్ ఆలోచన మరోసారి ఈ బడ్జెట్‌లో బట్టబయలైందని అన్నారు. 202324లో రూ.2వేల కోట్లుగా ఉన్న మైనార్టీ సంక్షేమ నిధులను.. ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.3,003 కోట్లకు పెంచారు. అంటే ఒక్క ఏడాదిలోనే 30% కోటా బడ్జెట్ పెంచేశారని తెలిపారు.

మహిళలకు డ్వాక్రా రుణాలు ఇస్తామని గొప్పగా ప్రస్తావించారని.. కానీ అది ఇప్పటికే ఉన్నదని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు అన్నారని.. దాని ఊసే లేదని మండిపడ్డారు. విద్యా నిధి పథకం కింద రూ.5 లక్షల సాయం చేస్తామన్నారని.. దాని ప్రస్తావన కూడా లేదన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.. అదీ లేదని పేర్కొన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ద్వారా రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని కిషన్ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలేమిటో.. నిధులు ఎలా సమకూర్చుకుంటారో ప్రభుత్వం బడ్జెట్‌లో చూపించలేదని కిషన్ రెడ్డి అన్నారు. ఆదాయం కోసం ప్రభుత్వ భూములను అమ్మాలని చూస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.



# మాకు సీట్లు ముందే కేటాయించండి

మొదటిపేజీ తరువాయి

కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి 80 నుంచి 90 సీట్లు కేటాయించాలని అమిత్ షాతో భేటీలో డిప్యూటీ సీఎం అజిత్ డిమాండ్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా సీట్ల సర్దుబాటు విషయంలో ఎన్నికల చివర నిమిషం వరకు కాకుండా.. ముందే ఓ స్పష్టత ఇవ్వాలని కేంద్ర మంత్రి అమిత్ షాకు అజిత్ పవార్ విజ్ఞప్తి చేశారని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కూడా ఎన్డీయే ఎంపీలతో ప్రధాని మోదీ చర్చించే అవకాశముందని సమాచారం.

**లోక్‌సభ వేళ దెబ్బ పడింది అందుకే..**

మరోవైపు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ చివర నిమిషంలో అజిత్ పవార్ పార్టీకి ఎంపీ సీట్లు కేటాయించింది. దాంతో సదరు ఎన్నికల్లో ఒకే ఒక్క ఎంపీ స్థానాన్ని అజిత్ పవార్ పార్టీ గెలుచుకుంది. దీంతో సీట్ల పంపకం విషయంలో ముందే స్పష్టత ఉండాలి అమిత్ షాకు ఆయన సూచించినట్లు సమాచారం.

**అజిత్ పవార్ పార్టీకి ఒకే ఒక్క స్థానం..**

ఇక లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రంలో బీజేపీ కేవలం 9 స్థానాల్లో విజయం సాధించగా.. శరద్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. ప్రధాని మోదీతో భేటీలో మహారాష్ట్రకు చెందిన కేంద్ర మంత్రులు నితీన్ గడ్కరీ, పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. 288 ఎమ్మెల్యే స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు ఇవే లోక్ సభ ఎన్నికల్లో బారమతి నుంచి లోక్‌సభ అభ్యర్థిగా శరద్ పవార్ కుమార్తె సుప్రీయా సులే బరిలో దిగగా.. ఆమె ప్రత్యర్థిగా అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేశారు. అయితే బారమతి ప్రజలు మాత్రం సుప్రియా సులేకు ఓటేశారు. దీంతో సునేత్ర పవార్ ఓటమిపాలయ్యారు. ఇంకోవైపు సునేత్రను రాజ్యసభకు పంపేందుకు అజిత్ పవార్ పావులు కదుపుతున్నారు. పెద్దల సభకు పంపడడం ద్వారా.. మోదీ కేబినెట్‌లో తన భార్యకు చోటు కల్పించాలని అజిత్ పవార్ ఓ నిర్ణయానికి వచ్చారని సమాచారం. అజిత్ పవార్ వ్యవహారశైలితో పలువురు కీలక నేతలు ఇప్పటికే ఆ పార్టీని విడిన విషయం తెలిసిందే

# వివిఐఎస్ఎంలో పిజిడిఎం కొత్త బ్యాచ్ ప్రారంభం

- పిజిడిఎంతో ఉజ్వల భవిష్యత్తు
- వివిఐఎస్ఎంలో వారధి పేరుతో పిజిడిఎం ప్రారంభం
- వివిఐఎస్ఎం గ్రూప్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు
- బిజినెస్ స్టాండర్డ్ సిఓఓ సచిన్ ఫన్సికర్

హైదరాబాద్, విశాల భారతి:




విశ్వ విశ్వాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ అండ్ మేనేజ్‌మెంట్ (వీవీఐఎస్ఎం)లో 20242026 విద్యా సంవత్సరం నుండి పీజీడీఎం అనే కొత్త కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ గ్రూపు ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు తెలిపారు. పిజిడిఎం కోర్స్ ప్రారంభోత్సవ వేడుకలు ఆ కాలేజ్ ఆవరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజినెస్ స్టాండర్డ్ సి ఓ ఓ సచిన్ ఫన్సీకర్, అపోలో హెల్త్ అండ్ లైఫ్ స్టైల్ లిమిటెడ్ లో లెర్నింగ్ అండ్ ఆర్గనైజేషనల్ హెడ్ ఎల్టన్ నాథన్ తో పాటు ఆ కాలేజ్ గ్రూపు ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజినెస్ స్టాండర్డ్ సిఓఓ సచిన్ ఫన్సీకర్ మాట్లాడుతూ.. విద్య యొక్క గొప్పతనం గురించి చెప్పారు. ఆర్థిక సమగ్రత, సంస్థల్లో అనుకూలత ప్రాముఖ్యతను గురించి చెప్పారు. అపోలో హెల్త్ అండ్ లైఫ్ స్టైల్ లిమిటెడ్ లో లర్నింగ్ అండ్ ఆర్గనైజేషనల్ డెవలప్మెంట్ హెడ్ ఎల్టన్ నాథన్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదగాలంటే వారికి వినయం, సహనం గురించి తెలిపారు. అనంతరం వివిఐఎస్ఎం గ్రూపు ప్రెసిడెంట్ జి ఎస్ ఎస్ వెంకటేశ్వర్ రావు పరిశ్రమకు సిద్ధంగా ఉన్న వృత్తిపరులను తయారు చేయడంలో సంస్థ చిత్తశుద్ధిని వివరించారు. ప్రత్యేక జ్ఞానం, ముఖ్యమైన నైపుణ్యాలను మెరుగుపరచడం, బలమైన కమ్యూనికేషన్ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, విలువైన సర్టిఫికేషన్ పొందడం తమ సంస్థ ప్రత్యేకత అని అన్నారు. భవిష్యత్తులో మంచి నాయకులను అందించడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థులు ఈ కొత్త కోర్సులో జాయిన్ అయి మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. పిజిడిఎం డైరెక్టర్ డాక్టర్ వై.లక్ష్మణ్ కుమార్, అసోసియేట్ డీన్ జయశ్రీ మాట్లాడుతూ.. ప్రోగ్రాం నిర్మాణం, అధ్యాపకుల నైపుణ్యం, సమగ్ర అభివృద్ధి పట్ల ఇన్స్టిట్యూట్ కట్టుబాట్ల గురించి వివరించారు. జేపీ మోర్గాన్ చెస్ & కో నుండి ప్రేమ్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పూర్వ విద్యార్థి, కెరీర్ ప్రోగ్రెషన్ మాట్లాడుతూ.. అదనపు ఎలెక్టివ్స్ ప్రాముఖ్యత, బలమైన వృత్తిపర నెట్‌వర్క్ నిర్మాణం మీద ప్రాక్టికల్ ఇన్‌సైట్స్ గురించి తమ భావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల పాలిట దేవుడు సీఎం రేవంత్ రెడ్డి

- ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి



**విశాల భారతి, ఇబ్రహీంపట్నం:** సీఎం రేవంత్ రెడ్డి రైతన్నల పాలిట దేవుడని, అందుకు నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ నిదర్శనమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో 2024 2025 సంవత్సరంకుగాను బడ్జెట్ ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్ పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని పెంపొందించేలా ఉన్నదని అన్నారు. వ్యవసాయ రంగానికి రూ. 72 వేల కోట్లు కేటాయించి రేవంత్ రెడ్డి సర్కారు చరిత్రలో నిలిచింది అన్నారు. అలాగే విద్య వైద్య రంగాలకు అత్యధిక నిధులు కేటాయించడం ద్వారా ఆ రంగాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందని అన్నారు. రూ.10 పదివేల కోట్లు కేటాయించి హైదరాబాదు మహానగరాన్ని ప్రపంచ నగరాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కోసం దాదాపు రూ. 30 వేల కోట్లు కేటాయించడం చాలా హర్షనీయమని, సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండంగా ఉంటుందనే సందేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందించారని అన్నారు. ఈ బడ్జెట్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. బడ్జెట్ రూపకల్పనలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అప్పులు, అబద్ధాల బడ్జెట్

- రూ.62 వేల కోట్ల అప్ప ఎలా తెస్తారో చెప్పండి
- 35 లక్షల నిరుద్యోగులకు భత్యం ఎలా చెల్లిస్తారు?
- ఇది కేవలం కొడంగల్ కోసమే ప్రవేశ పెట్టిన బడ్జెట్
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడాయి, అప్పులు, అబద్ధాల, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. శాసనసభ సమావేశాల సందర్భంగా గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. పలు పథకాల కోసం రూ.62వేల కోట్ల అప్పు ఎలా తెస్తారో కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రూ.50 వేల కోట్ల అదనపు రెవెన్యూ ఎలా వస్తుందో చెప్పాలని ఏలేటి డిమాండ్ చేశారు. ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో గమనిస్తున్నారని, రాష్ట్రాన్ని దివాలా తీసే దిశగా తీసుకెళ్తున్నారని ఫైరయ్యారు. ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ ఇవ్వకుండా మోసం చేశారని ఆయన ధ్వజమెత్తారు. 35 లక్షల నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఎలా చెల్లిస్తారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ఇచ్చేందుకు బడ్జెట్ కేటాయించలేదని, మహిళలను మోసం చేసేలా బడ్జెట్ ప్రవేశపెట్టారని మహేశ్వర్ రెడ్డి విరుచుకుపడ్డారు. గృహలక్ష్మికి రూ.17500 కోట్లు కూడా కేటాయించలేదన్నారు. అరకొర నిధులతో ప్రాజెక్టులు ఎలా ముందుకు తీసుకువెళ్తారో సమాధానం చెప్పాలని ఏలేటి ప్రశ్నించారు. ఎఫ్ఆర్బీఎం పరిధి దాటి ఎలా అప్పు తెస్తారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది కేవలం కొడంగల్ కోసమే ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవాచేశారు.

# బడ్జెట్ గాడిద గుడ్డులా ఉంది

- ఆరు గ్యారెంటీలకు ఈ నిధులు సరిపోతాయా?
- బడ్జెట్ పత్రమా? లేక అప్పల చిట్టానా? అర్థం కావడం లేదు
- రైతు భరోసా .. 500 బోనస్ ఎప్పుడు చెల్లిస్తారు?
- ఇందిరమ్మ ఇండ్లు, ఆరు గ్యారెంటీలకు నిధులేవి?
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం కూడా అంతే నిజమనే దానికి ఇవాల్టి బడ్జెట్ నిదర్శనమని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? .. 6 గ్యారంటీలు + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. భట్టి విక్రమార్క చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా అని విమర్శించారు. అప్పులు ఉన్నందున హామీలు అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పులు ఉన్నాయన్న విషయం ముందే తెలిసి కూడా ఆరు గ్యారంటీలు ఎందుకు ఇచ్చారని అడిగారు. ఇప్పుడు వాటికి బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు సహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బద్నాం చేయాలని అనుకుంటున్నారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపులకు సరిపడా ఆదాయం ఎక్కడి నుంచి సమకూర్చుకుంటారో బడ్జెట్‌లో లెక్కా పత్రం చూపించకపోవడం విడ్డూరమని విమర్శించారు. సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రుణ మాఫీ వల్ల రైతులకు లాభం కంటే నష్టమే జరిగిందని ప్రభుత్వమే ఒప్పుకుందని బండి సంజయ్ అన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి డిఫాల్టర్ల జాబితా నుంచి తొలగిస్తారా? లేదా? చెప్పాలని నిలదీశారు. ఏడాదిపాటు నష్టపోయిన రైతు భరోసా, రూ.500 పంట బోనస్, పంట నష్ట పరిహారం నిధులను కూడా ఈ ఏడాది చెల్లిస్తారా? లేదా? అని ప్రశ్నించారు.





# డ్రంక్ అండ్ డ్రైవ్ లో కాలుతో తన్ని చేతితో కొట్టిన సీఐ

- తోటి మిత్రులు వీడియోలు తీస్తుంటే మొబైల్స్ లాగేసుకున్న కానిస్టేబుల్, హోంగార్డ్.
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి.

విశాలభారతి, చేవెళ్ల:

చేవెళ్ల మండల కేంద్రంలోని ట్రాఫిక్ సీఐ వెంకటేశం డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తిపై వీరంగం చేస్తున్న సమయంలో కెమెరా తో ఆ వీడియోను తీశారు. సోమవారం రోజున చేవెళ్ల నుండి వారి గ్రామమైన ముడిమ్యాల కు వెళ్తున్న టేకులపల్లి మహేష్ తన మిత్రులతో కలిసి వెళ్తున్న క్రమంలో ప్రభుత్వ కళాశాలకు దగ్గరలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. కారు డ్రైవింగ్ చేస్తున్న టేకులపల్లి మహేష్ కు అధికంగా రీడింగ్ రావడం జరిగింది. కారులో నుండి కిందికి దిగు అని పోలీసులు ఇబ్బంది పెట్టగా క్రిందికి దిగి తోటి మిత్రులతో కలిసి ఎవరైనా రాజకీయ నాయకులకు లేదా తెలిసిన వారికి ఫోన్ చేసి మాట్లాడించే ప్రయత్నంలో రోడ్డు పక్కకు వెళ్లారు. దీనినే అలుసుగా తీసుకున్న ట్రాఫిక్ సిఐ వెంకటేశం, కానిస్టేబుల్ జందార్ శీను, హోంగార్డు కేశవ్ లు వాళ్లు నిలుచున్న దగ్గరికి వెళ్లి రీడింగ్ వచ్చిన మహేష్ ను కాలర్ పట్టుకుని లాగుకుంటూ బూతులు తిట్టుకుంటూ కాళ్లతో తన్నడం చేతితో కొట్టడం జరిగింది. కానిస్టేబుల్, హోంగార్డు తోటి మిత్రులు వీడియోలు తీస్తుంటే తిట్టుకుంటూ వాళ్ళ మొబైల్ ఫోన్లను లాక్కోవడం జరిగింది. పోలీస్ వాహనంలో ఇద్దరిని స్టేషన్ కు తరలించారు. ఈ సీఐ తీరే వేరు ఇతను చేవెళ్ల ప్రాంతంలో ట్రాఫిక్ పైన దృష్టి పెట్టడు కానీ ఫైన్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ఎక్కువ దృష్టి పెట్టడం ఇతని నైజం ఇలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎవరైనా బలసిన వ్యక్తులు దొరికితే పట్టి పిండడమే ఇతనికి అలవాటు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు పెట్టాలి వాహనాలు సీజ్ చేయాలి కానీ ఈ కొట్టడం సరైనది కాదని చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు మండిపడుతున్నారు.



# బీసీలను అవమానించేలా బడ్జెట్

- ఎన్నికల్లో న్యాయం చేస్తామని ఇప్పుడు అన్యాయం చేశారు
- బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అప్ప కాంగ్రెస్ ఐదేళ్లలోనే చేసేలా ఉంది
- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబ్జెట్ బీసీలను అవమానపరిచేలా ఉందని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు. అసెంబ్లీ ఆవరణలో మీడియా పాయింట్ వద్ద ఆయన గురువారం మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు బడ్జెట్ మాత్రం కేటాయించలేదని ఫైరయ్యారు. రాబోయే రోజుల్లో బీసీలకు చేయబోయే అన్యాయం కాస్త ముందుగానే.. ఈ బడ్జెట్ తోనే తెలిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లను బడ్జెట్ లో చూపించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే లక్ష కోట్లకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధమని శంకర్ ప్రశ్నించారు. అనంతరం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలోనే కాకుండా అధికారికంగా కూడా మోసం చేస్తుందని నిరూపించుకుందని పాయల్ శంకర్ విమర్శలు చేశారు. 63 లక్షల మంది డ్రాక్వా గ్రూప్ మహిళలు బ్యాంకు నుంచి అప్పు తెచ్చుకొని తిరిగి చెల్లిస్తారని, వారి అప్పులకు తెలంగాణ బడ్జెట్ కు సంబంధమేటని ప్రశ్నించారు. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీలకు రూ.9200 కోట్ల నిధులే కేటాయించడంపై ఆయన విరుచుకుపడ్డారు. రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.26 వేల కోట్లలో కేంద్ర ప్రభుత్వం చేసే సాయం చెప్పడం లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. గృహజ్యోతి పథకం గురించి గొప్పగా చెప్పి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 36 లక్షల ఇండ్లకు మాత్రమే ఇస్తానంటున్నారని ధ్వజమెత్తారు. ఫసల్ బీమా యోజనలో భాగస్వామ్యమవుతామని చెప్పారని, కానీ తమ వాటా ఎంత ఉంటుందో చెప్పలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్నారు. అప్పు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని చెప్పి, బీఆర్ఎస్ పదేళ్లలో చేసిన అప్పు కాంగ్రెస్ ఐదేళ్లలోనే చేసేలా ఉందని ధ్వజమెత్తారు. డిక్లరేషన్లపైనా బడ్జెట్ లో ఎక్కడా ప్రస్తావించలేదని పాయల్ శంకర్ తెలిపారు. రాహుల్, సోనియా గాంధీ ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. ఈ బడ్జెట్ పై రాబోయే రోజుల్లో పోరాటం చేస్తామని పాయల్ శంకర్ తెలిపారు. గత ప్రభుత్వం ఇదే తరహాలో అహంకార పూరితంగా వ్యవహరించిందని మండిపడ్డారు.

# పటాన్ చెరు వరకు మెట్రో రైల్ విస్తరణకు నిధులు కేటాయించడం హర్షణీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:**రాష్ట్ర బడ్జెట్ లో మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు మెట్రో రైలు విస్తరణకు నిధులు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా అవసరాల కోసం మెట్రో రైల్ విస్తరణ అత్యంత ఆవశ్యకమని తెలిపారు. ఇందుకు అనుగుణంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు.



# 108 ఉద్యోగులకు లైఫ్ సేవియర్ అవార్డు

- అవార్డును అందజేసిన 108 సంస్థ ప్రధాన కార్యనిర్వహణ అధికారి ఎం.ఏ ఖాలిద్

**పటాన్ చెరు,విశాలభారతి:**ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ద్వారా నడపబడుతున్న 108 అత్యవసర అంబులెన్స్ సేవలలో ఏప్రిల్, మే, జూన్ త్రైమాసికంలో రాష్ట్రస్థాయిలో సంగారెడ్డి జిల్లాకు చెందిన మెడికల్ టెక్నీషియన్ ప్రశాంత్, పైలట్ పండరిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అందుకుగాను గురువారం 108 సంస్థ ప్రధాన కార్యనిర్వహణ అధికారి (తెలంగాణ స్టేట్ హెడ్) ఎం.ఏ ఖాలిద్ హైదరాబాదులోని 108 సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రశాంత్, పండరిలకు లైఫ్ సేవియర్ అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుంటారని తెలిపారు. గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్ లోకి తీసుకొని గాయాలు తగిలిన చోట కట్లు పడతారని చెప్పారు. తగిన మోతాదులో ఆక్సిజన్ అందిస్తూ బిపి, షుగర్ లెవెల్స్, నాడీ పరీక్ష, గుండె యొక్క లయ స్థితి లాంటివి పరీక్షలు నిర్వహించి పేషెంట్ యొక్క సమాచారాన్ని హైదరాబాద్ కాల్ సెంటర్ లోని డాక్టర్ కు ఫోన్ కాల్ లో సమాచారం అందిస్తారని అన్నారు. వారు ఇస్తున్న ఇస్తున్న సూచనలను పాటిస్తూ కావలసిన మందులను ఇస్తారని చెప్పారు. ఒకవేళ పేషంట్ అపస్మారక స్థితిలోకి వెళ్ళినట్లయితే సిపిఆర్ చేస్తూ గోల్డెన్ అవర్ లో త్వరితగతిన ఆసుపత్రికి చేరుస్తారని తెలిపారు. క్షతగాత్రుల ప్రాణాలు కాపాడడంలో కీలకపాత్రను పోషించిన మెడికల్ టెక్నీషియన్, పైలట్లకు ప్రతి త్రైమాసికంలో లైఫ్ సేవియర్ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సంగారెడ్డి జిల్లా మేనేజర్ హుస్సేన్ పాల్గొన్నారు.



# పట్టుదల ఉంటే గోల్స్ మనవే

- గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రశాంత్ మెల్కిజెడ్రక్

**విశాలభారతి, కుషాయిగూడ:** పట్టుదల ఉంటే గోల్స్ మనవేనని గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రశాంత్ మెల్కిజెడ్రక్ అన్నారు. లయన్ ఆఫ్ జూడ మార్టియల్ ఆర్ట్స్ ఆర్గనైజషన్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ 1వ మార్టియల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్లో పథకాలు గెలవడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ యూసుఫ్ గూడ కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 1వ ఇంటర్నేషనల్ మార్టియల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024, షాలిన్ టైగర్స్ కుంగపు ఫెడరేషన్ వారు నిర్వహించిన పోటీలో మేడ్చెల్ మల్కాజ్గిరి మౌలాలి, హెచ్.బి కాలనీకి చెందిన మదర్ తెరెస హై స్కూల్ మైదానంలో కరాటే శిక్షణ పొందుతున్న లయన్ ఆఫ్ జూడ మార్టియల్ ఆర్ట్స్ ఆర్గనైజషన్ ఇంటర్నేషనల్ ప్రతిభ చాటి పథకాలు సాధించినట్లు కోచ్, గ్రాండ్ మాస్టర్ అండ్ ఫౌండర్ ఆర్. ప్రశాంత్ మెల్కిజెడ్రక్ తెలిపారు. ఈ కరాటే ఛాంపియన్షిప్ లో 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఆర్. సంజయ్ కట్టాస్ విభాగంలో బంగారు పథకం, కుమిటీ విభాగంలో బంగారు పథకం, బి. నిహాల్ అండర్ 10 కట్టాస్ విభాగంలో బంగారు పథకం, సమూయేల్ అండర్ 10కట్టాస్ విభాగంలో బంగారు పథకం, జి.అభిరాజ్ అండర్ 10కట్టాస్ విభాగంలో బంగారు పథకం, డాక్టర్. మానస చింతవర్ కట్టాస్ విభాగంలో బంగారు పథకం, టీమ్ కట్టాస్ విభాగంలో కూడా బంగారు పథకం, అనన్య తుపాకర్ కట్టాస్ విభాగంలో బంగారు పథకం, డి. నిర్మల అండర్ 12టీమ్ కటా విభాగంలో బంగారు పథకం, కట్టాస్ విభాగం లో కాంస్య పథకం, డి.షర్మిళ అండర్ 12 టీమ్ కటా విభాగంలో బంగారు పథకం మరియు, కట్టాస్ విభాగంలో కాంస్య పథకం, టి. శిల్పా రెడ్డి అండర్20 వెండి పథకం, లుబనా సుంద్రాణి కట్టాస్ విభాగం లో వెండి పథకం, బి. వర్షిత్ అండర్ 12 కట్టాస్ విభాగంలో వెండి పథకం, శ్రేయంష్ అండర్ 10 కట్టాస్ విభాగంలో వెండి పథకం, గగన్ తేజ్ అండర్ 10 కట్టాస్ విభాగంలో వెండి పథకం,కె. రిషీ అండర్ 12 కట్టాస్ విభాగంలో వెండి పథకం, హృషికేష్ దేవసేన దాసు అండర్ 12 కట్టాస్ విభాగంలో కాంస్య పథకం, పి. వెంకట ప్రియన్షి అండర్ 12కట్టాస్ విభాగంలో కాంస్య పథకం, లాస్య ప్రియా అండర్ 12కట్టాస్ విభాగంలో కాంస్య పథకం సాధించి, పథకాలు పొందినట్లు తెలిపారు. విద్యార్థులను మాస్టర్ ప్రశాంత్ అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో పోటీలో పాల్గొని మరిన్ని విజయాలు సాదించాలని కోరారు.

# మెదడు వాపుకి జేఈ వ్యాక్సిన్ తప్పనిసరి



**విశాలభారతి,కీసర :** భోగారం గ్రామంలోని హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం తొమ్మిది నెలల పిల్లల నుండి 15 సంవత్సరాల పిల్లలకు జేఈ వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ సంధర్బంగా ఏ ఎన్ ఎం ఇందిరా మాట్లాడుతూ ఈ నెల 25 నుండి వచ్చే నెల 14 వరకు ఈ వ్యాక్సిన్ పిల్లలకు వేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు మెదడు వాపు రాకుండా ఉండేందుకు జేఈ వ్యాక్సిన్ వేస్తున్నాం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్ వాడీ స్కూల్ లో ఈ వ్యాక్సిన్ వేస్తున్నాం కావున పిల్లలకు తక్షణమే ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఆశ వర్కర్స్ పుష్పలత,వినోద,అంగన్ వాడి టీచర్స్ పద్మ,ఉమరణి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రజల ఆశలు నీరుగార్చింది

- బడ్జెట్లో గ్యారంటీల ప్రస్తావన లేదు
- ఎన్నికలప్పుడు గ్యారంటీల గారడీ, అంకెల గారడీ
- పీఆర్సీ ప్రస్తావన, నిధుల కేటాయింపు లేదు
- మహాలక్ష్మిలకు నిరాశకు గురిచేశారు
- బీఆర్ఎస్ శాసనసభ్యులు హరీశ్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలు నీరుగార్చిందని, ఆత్మస్తుతి, పరనింద అన్న చందంగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ్యులు హరీశ్రావు ఆక్షేపించారు. 6 గ్యారంటీలు నీరు గారిపోయాయని, సంక్షేమం పడకేసిందని, అంతా అగమ్యగోచరంగా తయారైందని మండిపడ్డారు. బడ్జెట్లో గ్యారంటీల ప్రస్తావన లేదన్న ఆయన, ఎన్నికలప్పుడు గ్యారంటీల గారడీ, బడ్జెట్లో అంకెల గారడీ అని ఎద్దేవా చేశారు. ప్రజలను బురిడీ కొట్టించేందుకు, భ్రమలు కల్పించేందుకు చేసిన ప్రయత్నమన్న హరీశ్ రావు తిరోగమన బడ్జెట్ గా అభివర్ణించారు.కోటి మంది అక్కాచెల్లెళ్లకు శుభవార్త చెబుతారనుకుంటే నిరాశే మిగిలిందని, మహాలక్ష్మి అని నిరాశకు గురి చేశారని పేర్కొన్నారు. రూ.4,000 పింఛన్ ఏమైందని ప్రశ్నించిన మాజీ మంత్రి, పేదల ప్రభుత్వం, పేదల కోసం అని చెప్పుకునే అర్హత లేదని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేశారని కళ్లుండి చూడలేని కబోదుల్లా మాట్లాడారన్న హరీశ్రావు, ప్రజలు నవ్వుకుంటారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధి రజినీలకు అర్థమైంది కానీ, కాంగ్రెస్ గజినీలకు అర్థం కాలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంపై విమర్శలు తప్ప, హామీల అమలుపై సర్కార్కు దృష్టి లేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ నేతలు తమదిగా చెప్పుకుంటున్నారని, గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని కూడా తమ అభివృద్ధిగా చెప్పుకునే ప్రయత్నం చేశారని వ్యాఖ్యానించారు.

పీఆర్సీ ప్రస్తావన, నిధుల కేటాయింపు లేదని, 5 డీఏల గురించి నోరు విప్పలేదని, కొత్త ఉద్యోగులకు సరిపడా నిధులు లేవని హరీశ్రావు ఆక్షేపించారు. ఎక్సైజ్ పన్ను ద్వారా రూ.7,045 కోట్లకు పైగా ఆదాయం పెంచుకుంటామని పెట్టారని, అంటే తాగుబోతు తెలంగాణ చేస్తారా అని మాజీ మంత్రి ప్రశ్నించారు. మద్యంపై రూ.14 వేల కోట్లు ఎక్కువగా సంపాదించాలని అనుకుంటున్నారా అని అడిగారు. ప్రజలపై పన్నుల భారం వేస్తామని బడ్జెట్లో చెప్పకనే చెప్పారని ఆరోపించారు. పన్నేతర ఆదాయం రూ.35 వేల కోట్లు ఎలా వస్తుందని, భూములు అమ్ముతారా అని అడిగారు. రాష్ట్రంలోని భూములు అన్నీ అమ్ముతారని, భూముల అమ్మకానికి రంగం సిద్ధం చేశారని పేర్కొన్నారు.

కేంద్రం నుంచి నిరుడు రూ.9729 కోట్ల గ్రాంట్లు వస్తే, ఇప్పుడు ఏకంగా రూ.21,636 కోట్లు పెట్టారని, ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. అంతా అంకెల గారడీ చేశారని, చివరకు ఆదాయం రాక ఏదో పథకానికి కోతలు పెడతారని హరీశ్రావు ఆందోళన వ్యక్తం చేశారు. నగదుపై వడ్డీ ద్వారా రూ.605 కోట్లు వస్తుందని పెట్టారని, నిరుడు రూ.24 లక్షలు నెగెటివ్ వచ్చాయని గుర్తు చేశారు. ఈ ఏడాది అప్పులపై వడ్డీలు రూ.17,729 కోట్లు, అసలు రూ.13,117 కోట్లు కట్టాలని సీఎం, డిప్యూటీ సీఎం నెలకు రూ.7000 కోట్లు కడుతున్నామని చెప్పారని ఆక్షేపించారు. గత ప్రభుత్వం పల్లెలకు మౌలిక వసతులు కల్పించలేదని చెబితే ఎవరైనా నమ్ముతారా అన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలల్లో 8 పైసలు కూడా పంచాయతీలకు ఇవ్వకపోగా, కేంద్రం నుంచి వచ్చిన నిధులు కూడా ఆపారని మండిపడ్డారు.



# మాదాపూర్ లో రేవ్ పార్టీ

- 14 మంది యువకులు.. ఆరుగురు యువతులు అరెస్ట్
- మత్తు పదార్థాలు స్వాధీనం
- ఓ యువకుడి పుట్టినరోజు సందర్భంగా పార్టీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మాదాపూర్లోని ఓ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన రేవ్ పార్టీని తెలంగాణ టాస్క్ఫోర్స్ పోలీసులు భగ్నం చేశారు. 14 మంది యువకులు, ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఇందులో కొందరు డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రేవ్ పార్టీలో ఒక గ్రాము కొకైన్, రెండు గ్రాముల ఎండీఎంఏ, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.1.25లక్షలు విలువ చేసే మద్యం, డ్రగ్స్ సీజ్ చేశారు. బేగంపేటకు చెందిన నాగరాజు పుట్టిన రోజు సందర్భంగా ఈ రేవ్ పార్టీ ఏర్పాటుచేసినట్టు పోలీసులు గుర్తించారు. ఈవెంట్ ప్రమోటర్ కిషోర్ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# కన్నుల పండగలా ఫలరాం బండి ఊరేగింపు మహోత్సవ

- ఎమ్మెల్యే శ్రీ గణేష్ మొక్కులు

**విశాలభారతి, కంటోన్మెంట్ :**బోనాల ఉత్సవాల సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో అమ్మవారి పలరాం బండి ఊరేగింపు మహోత్సవ కార్యక్రమంలో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేకం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఏర్పాటు చేసిన ఫలహారం బండ్లను ఆయన ప్రారంభించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలను ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్థానికులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రేణుకా ఎల్లమ్మ టెంపుల్ ప్రత్యేక పూజలు

- పాల్గొన్న ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, విశాలభారతి:**రామంతపూర్ డివిజన్ ,భరత్ నగర్ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ ప్రత్యేక పూజలో ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు ,సాయి జేన్ శేకర్,రాజు యాదవ్, సురంశంకర్ ,బోసాని పవన్,మందపాటి శ్రీనివాస్ రెడ్డి, రాజు ,సంతోష్ ,ప్రవీణ్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గోన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు

- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల విద్యార్థులకు అవకాశం
- వివరాలు తెలిపిన జోనల్ ఆఫీసర్ కె. నాగ కళ్యాణి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలలో 202425 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి మిగిలిన ఖాళీలను ఒకేషనల్ గ్రూపుతో కలిపి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాల జోనల్ ఆఫీసర్ కె. నాగ కళ్యాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాల బాలికలకు, నేడు ఉదయం 9 గంటలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, చేవెళ్ల లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలుర కోసం హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాల వారికి రేపు ఉదయం 9 గంటలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కందుకూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగలక్ష్మి పేర్కొన్నారు.




# నీట్ యూజీ సవరించిన ఫలితాలు విడుదల

- 5 మార్కులు కోల్పోయిన 4 లక్షల మంది విద్యార్థులు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ తుది ఫలితాలు విడుదలయ్యాయి. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ గురువారం సవరించిన ఫలితాలను విడుదల చేసింది. నీట్ యూజీ2024 పరీక్షలో అడిగిన ఒక వివాదాస్పద ఫిజిక్స్ ప్రశ్నకు కచ్చితమైన సమాధానాన్ని మాత్రమే అంగీకరించాలని, ఇతర సమాధానాలకు మార్కులు రావని సుప్రీంకోర్టు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సుప్రీం ఆదేశాలకు అనుగుణంగా ఎన్టీయే వ్యవహరించింది. ఈ నిర్ణయంతో 4 లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులను కోల్పోయారు. సవరించిన ఫలితాలను ఎన్టీయే అధికారిక వెబ్ సైట్ లో చూసుకోవచ్చు.కాగా, దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ లీకేజీ కేసులో సుప్రీంకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. నీట్ యూజీ పరీక్షను మరోసారి నిర్వహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ప్రశ్నాపత్రం లీకైందని చెప్పేందుకు తగిన ఆధారాలు లేవని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. పాట్నా, హజారీబాగ్లలో మాత్రమే పేపర్ లీక్ అయిందని పేర్కొన్నది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆదేశిస్తే, గతంలో పరీక్ష రాసిన దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడింది. ఈ మేరకు మే 5న నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షను రద్దు చేయాలని, మరోసారి పరీక్ష నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేడీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. నీట్ యూజీ2024 పరీక్షలో అడిగిన ఒక వివాదాస్పద ఫిజిక్స్ ప్రశ్నకు సరైన సమాధానంపై ఢిల్లీ ఐఐటీ నిపుణుల కమిటీ మంగళవారం సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. ఆ ప్రశ్నకు సరైన సమాధానం ఒక్కటేనని స్పష్టం చేసింది. సంబంధిత ప్రశ్నకు ఇచ్చిన ఆప్షన్లలో నాలుగోది మాత్రమే సరైన సమాధానం అని ముగ్గురు నిపుణులతో కూడిన కమిటీ తేల్చిందని ధర్మాసనం తెలిపింది. 'స్టేట్ మెంట్ 1 కరెక్ట్.. స్టేట్ మెంట్ 2 కరెక్ట్ కాదు' అని ఆ నాలుగో ఆప్షన్ చెబుతున్నదని పేర్కొన్నది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కూడా 4వ ఆప్షన్నే సరైన సమాధానంగా ఆన్సర్ కీలో సవరించాలని తెలిపింది. ప్రశ్న నంబర్ 29కు నాలుగో ఆప్షన్ మాత్రమే సరైన సమాధానమని తేల్చింది. ఈ నేపథ్యంలోనే సవరించిన ఫలితాల్లో నాలుగు లక్షల మంది ఐదు మార్కులను కోల్పోవాల్సి వచ్చింది.

# భట్టి బడ్జెట్ - వట్టి బడ్జెట్

- బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు



**సికింద్రాబాద్ విశాలభారతి:**కాంగ్రెస్ మేనిఫెస్టో చూస్తే ఆకాశం అమలు చూస్తే పాతాళం అన్నట్లు బడ్జెట్ చూస్తేనే అర్థమవుతుంది.అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పెట్టిన బడ్జెట్ వట్టి బడ్జెట్ గా ఉందని బీఆర్ఎస్ నాయకులు తుంగబాలు ఎద్దేవా చేశారు. తెలంగాణలోని రైతులు,మహిళలు, దళితులు,గిరిజనులు,బీసీ మరియు నిరుద్యోగులను మొత్తానికే మోసం చేసింది.పాలనలోకి వస్తారో లేదో అనుకున్న కాంగ్రెస్ కు రాష్ట్రాన్ని అభివృద్ధి లోకి తీసుకువచ్చే ప్రణాళికలు ఏమి ఆశిస్తాం. రుణాలు ఇచ్చేదాన్ని కూడా ఆర్థిక మంత్రి భట్టి వత్తి వత్తి పలుకుతుంటే కాంగ్రెస్ తెలివికి కూడా బడ్జెట్ కేటాయించుకుంటే బాగుండని తుంగ బాలు చమత్కరించారు. బడ్జెట్ అంతా అంకెల గారడి సంఖ్యల పేరడీ మాయమాటల సందడి లా ఉందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ కి పూర్తి బడ్జెట్ అనుకుంటే వాళ్ళ తెలివితక్కువ తనాన్ని ఎవరు భర్తీ చేయలేని బడ్జెట్ గా ఉందని తుంగ బాలు జోశ్యం తెలిపారు.సంక్షేమం గాలికి అభివృద్ధి అధ:పాతాళానికి అన్నట్లు బడ్జెట్ ను రూపొందించారు. ఇకనైనా ఆర్థిక మంత్రి సరైన విధానంలో బడ్జెట్ & ప్రణాళికలు రూపొందించి తెలంగాణ రాష్ట్ర స్థితిని దిగజారకుండ చూడాలని తుంగ బాలు సూచించారు.

# నిత్యవసర వస్తువుల పంపిణీ

- **షైన్ ఎన్జీవో నిరుపేద గృహినికి సరుకులు పంపిణీ చేస్తున్న ప్రెసిడెంట్ ఎం బాబు.**



**భద్రాచలం, విశాలభారతి:** కుండపోతు వర్షం కారణంగా పనులు లేక నిత్యవసర వస్తువులు కొనుక్కోలేని పరిస్థితుల్లో దీన స్థితిలో ఉన్న నిరుపేద రాలుకు షైన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ ఎం బాబు మాట్లాడుతూ.. షైన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా పాల కేంద్రానికి చెందిన నిరుపేదరాలైన గృహిణికి కురుస్తున్న వర్షాల వలన పనులు లేక ఇంటి వద్దనే ఉండి ఆర్థిక భారంతో పస్తులు ఉంటున్నామని తెలవగానే మానవత్వంతో ఆమెకు నిత్యవసర వస్తువులను సరఫరా చేసి ఆదుకున్నామని ఆయన తెలిపారు. ఇలాగే అనేక చోట్ల కూడా సేవా కార్యక్రమాలు తమ వంతుగా చేస్తున్నామని ప్రభుత్వం కూడా ఇటువంటి వారిని గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కుంజా రమాదేవి, ఆనంద్ కుమార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన పాల్వంచ టౌన్ ఎస్ఐ



**భద్రాద్రికొత్తగూడెం, విశాలభారతి :** పాల్వంచ టౌన్ ఎస్ఐ బాణాల రాము గురువారం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఓ కేసు నుంచి శ్రావణి అనే మహిళ నుంచి ఎస్ఐ రాము రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ కేసు వాదిస్తున్న న్యాయవాది లక్ష్మారెడ్డికి మహిళ ఈ విషయం చెప్పింది. దీంతో న్యాయవాది ఏసీబీ అధికారులకు సమాచారం అందించారు. తన ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా ఏసీబీ అధికారులు ఎస్ఐను పట్టుకున్నారు.




# ఇంటింటా మలేరియా నిర్ధారణ పరీక్షలు

**వాజేడు, విశాలభారతి:** వాజేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొంగాల గ్రామపంచాయతీ జగన్నాధపురం గ్రామంలో మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జగన్నాధపురం గ్రామంలో ప్రభుత్వ వైద్య అధికారి కొమరం మహేందర్ ఆదేశాల మేరకు ప్రతి ఇల్లు తిరుగుతూ మలేరియా నిర్ధారణ పరీక్షలు ఆర్ డి టి రక్తపు సేకరణ పరీక్షలు గర్భవతులు, మరియు క్షయ వ్యాధిగ్రస్తులు, మధుమేహం, రక్తపోటు రోగులకు నెలసరి మందులు పంపిణీ చేయడం జరిగింది. జగన్నాధపురం గ్రామంలో కుక్కల బెడత ఎక్కువగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ చిన్నపిల్లల బయటకి పంపియరాదు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించాడు. ఆర్ఎంపి వైద్యుల క్లినిక్ తనిఖీ చేశారు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని. మలేరియా టైఫాయిడ్ జ్వరం వంటి సీరియస్ కేసులు వచ్చిన వెంటనే సంబంధిత ఆశ వర్కర్ కు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారి కొమరం మహేందర్ ఎస్ హెచ్ ఓ సూర్య ప్రకాష్ రావు హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ కోటిరెడ్డి హెల్త్ అసిస్టెంట్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



# అమ్మ మాట అంగన్వాడి బాట

**తొర్రూరు, విశాలభారతి:** తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో గురువారం రోజున అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా నిర్వహించిన ర్యాలీ ఇంటి ఇంటికి ప్రచారంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య అంగన్వాడీ టీచర్లు సంయుక్తంగా మాట్లాడుతూ.. అంగన్వాడి సెంటర్లో చిన్నపిల్లలకు పోషణతో కూడిన సత్తు పిండి, కోడిగుడ్లు , పోషకాలు ఉన్న ఆహారం అందుతుంది కాబట్టి పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడుతుంది. అలాగే చిన్నపిల్లలు ఎత్తు బరువు ఇలా ఆరోగ్యంగా ఉన్నారా లేదా అని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. అంగన్వాడి సెంటర్లో నర్సరీ నుండి ఒకటవ తరగతి వరకు విద్యను అభ్యసించవచ్చు పిల్లల ఆరోగ్యంతో పాటు ఎత్తు బరువు వంటి విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చును కనుక ప్రభుత్వం కల్పించే చక్కటి అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, రజిత, చంద్రకళ, డాక్టర్ స్వాతి, సిఏలు మంజుల, సువర్ణ, ఏఎన్ఎం ప్రేమలత, ఆశా వర్కర్లు ధనమ్మ, స్వరూప, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు ధర్మారపు శ్రీనివాస్, వెంకన్న, స్వప్న, అజీము, శానిటైజర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రేడియో స్టిక్కరింగ్ సూచికలు ఏర్పాటు

**కరకగూడెం, విశాలభారతి:** ఎడతెరప లేని వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లడంతో మండలంలోని వంతెనలకు, చప్తాల వద్ద గుంతలతో వాహనదారులు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ఆర్ఐ హుస్సేన్, రాజు, తహసిల్దార్ నాగప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం నాడు ఆర్ ఐ లు వారి సిబ్బందితో రేడియో స్టిక్కర్లను వంతెనలకు రెండు వైపులా ప్రమాద సూచికలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేశామని వారు తెలిపారు. మండల వ్యాప్తంగా తెగిపోయిన రోడ్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు హుస్సేన్, రాజు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**కల్వకుర్తి, విశాల భారతి** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని ఏ వి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గత వారం రోజులుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉచిత శిబిరాల వల్ల వేలకు వేలు హాస్పిటల్ బిల్లులు కట్టలేక బాధపడుతున్న వారు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం సద్వినియోగం చేసుకొని ఎలాంటి ఖర్చు లేకుండా కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి అక్కడే ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నామని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. గురువారం నుండి ప్రారంభమైన కంటి శుక్లాల సర్జరీలలో మొదటగా 30 మందికి విజయవంతంగా సర్జరీ పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. నియోజకవర్గ ప్రాంత నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు దాదాపు 1900 మందికి పైగా పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించామని.. వీరిలో 136 మంది పేషంట్లని శుక్లాల సర్జరీకి సిద్ధం చేస్తున్నామని అన్నారు. అలాగే దాదాపు 1100 వందలకు పైగా కంటి అద్దాల పంపిణీ చేయడం జరిగిందని, వీరితో పాటు 200 మంది పేషెంట్లకు చెన్నై శంకర నేత్రాలయ బేస్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ముగుస్తుందని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాఘవేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ గౌడ్, ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధులకు నివారణ చర్యలు చేపట్టాలి

- **పివైఎల్ ఆధ్వర్యంలో వినతి**

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టాలని, అంటువ్యాధులు సోకకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో వైద్య శాఖ సూపరండెంట్ అధికారికి (పివైఎల్) ప్రతినిధి బృందం మెమోరాండం అందజేశారు. ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా కోశాధికారి బండి రవి పాల్గొని మాట్లాడుతూ అతి వర్షాల వలన గ్రామాలలో, పట్టణాలలో, విద్యా సంస్థలలో ప్రజలు, విద్యార్థులు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలు అంటూ వ్యాధులతో నాన అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రోగులకు తగిన వైద్య చికిత్స తక్షణమే అందించాలని అన్నారు. అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలకు వైద్యశాఖ అధికారులు హెల్త్ క్యాంపులను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ టౌన్ నాయకులు వీరబోయిన లింగయ్య,దండి ప్రవీణ్, భీమ్ రెడ్డి,వినయ్,మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి అన్యాయం

- **కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి**



**తొర్రూరు, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని కిసాన్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ తరపున 8 మంది ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసినప్పటికీ బిజెపి నాయకులు బడ్జెట్ పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. మొదటినుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు. ప్రధాని మోడీ ఏపీ,బీహార్ సీఎంలకు భయపడి అధిక నిధులు కేటాయించి తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. వ్యవసాయానికి, విద్యారంగానికి,పరిశ్రమలకు,ఇతర వాటికి అధిక నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిన పార్లమెంట్ లో మాట్లాడని బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వంపై అన్ని రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలని కోరారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగంపై చిన్న చూపు

- **వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30% నిధులు కేటాయించాలి**
- **అల్లి సాగర్ యాదవ్ డిమాండ్**



**బెల్లంపల్లి, విశాల భారతి** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన రూ.2,91,191 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి కేవలం 7.31%(రూ.21,292 కోట్లు) నిధులు కేటాయించడం సిగ్గుచేటు. వెంటనే రాష్ట్ర బడ్జెట్ సవరించి 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలని ఏ ఐ ఎస్ ఏ (అఖిలభారత విద్యార్థి సంఘం) తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని ఏ ఐ ఎస్ ఏ అధ్యక్షుడు అల్లి సాగర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులు భవిష్యత్తు కాపాడాలని వారు తెలిపారు.

# బడ్జెట్లో కేటాయింపులు గణం

- **మట్టిపల్లి సైదులు**



**సూర్యాపేట, విశాలభారతి** శాసనసభలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024 2025 బడ్జెట్ లో కేటాయింపులు ఘనంగా ఉన్నాయని, కేటాయించిన బడ్జెట్ ను చిత్తశుద్ధితో ప్రభుత్వం ఖర్చు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. రూ.2,91,159 కోట్లతో రూపొందించిన బడ్జెట్ లో ప్రజా పంపిణీ, ఇండ్ల నిర్మాణానికి, విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. బడ్జెట్ లో వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారని, దానిని ఎప్పటినుండి అమలు చేస్తారో స్పష్టంగా పేర్కొనలేదన్నారు. కోట్లాదిమందికి ఉపాధి కలిగించే ఉపాధి హామీకి బడ్జెట్ లో నిధులు పెంచలేదన్నారు. బడ్జెట్ లో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల, ఇతర సామాజిక పింఛన్ పెంపు ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. బడ్జెట్ లో మహాలక్ష్మి పథకానికి కేటాయింపులు లేకపోవడం మహిళలని మోసం చేయడమేనని ఆరోపించారు.



# దారిద్ర్యానికి దగ్గరగా కమలాపురం

- **ఒకవైపు బురదమయమైన రోడ్లు, మరోవైపు అధికారుల అస్తవ్యస్త పాలన**
- **ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు**
- **స్పందించని మున్సిపల్ కమిషనర్**

**మణుగూరు, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామంలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి.పినపాక నియోజకవర్గంలో మణుగూరుకు కూత వేటు దూరంలో ఉన్న ఈ గ్రామం లోనే నిత్యం సమస్యలతోనే ప్రజలు విలవిలలాడుతున్నారు. జిల్లాలోనే సమస్యలు ఎక్కడున్నాయంటే అది ఈ గ్రామంలోనే అని ఎవరైనా చెబుతారు. ఎందుకంటే అంత దరిద్రానికి దగ్గరగా ఉంటుంది. ఒకవైపు అధ్వాన్నమైన రహదారి, మరోవైపు మురికి గుంతలు, ఇంకోవైపు మున్సిపల్ అధికారుల అస్తవ్యస్త పాలనగా పేరుగాంచినది. ఇక ఈ గ్రామ ప్రధాన రహదారి గుంతలతో, నీటితో బురదమయంగా మారింది. దీంతో ఎక్కడ గుంతలున్నాయో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వర్షాకాలం వస్తుందని తెలిసి వాటిని పూడ్చేందుకు పాలకవర్గ సభ్యులు ముందస్తు చర్యలు చేపట్టలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి చిత్తడిగా తయారయ్యాయి. ఈ దారులగుండా నడవాలంటేనే నరకయాతన కనబడుతున్నది. ఇక ద్విచక్రవాహనంపై వెళితే జారీపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనారోగ్యం సోకిన వృద్ధులు, పిల్లలు, మహిళలు దావఖానకు వెళ్లాలంటే ఈ రహదారి గుండానే వెళ్లాలి. దీంతో ఈ గ్రామ ప్రజలకు మరింత నరక ప్రయాంగ మారింది. మరొక వైపు దావఖాన ముందు ఉన్న వాతావరణం మరింత అధ్వాన్నంగా తయారయ్యింది. ఎడతెరపిలేని వర్షాలతో ఎక్కడ గుంట ఉంటే అక్కడ నీరు చేరి దోమలకి ఉత్పన్నానికి కారణం అవుతున్నాయి.



# రెండు ప్రయివేట్ హాస్పిటల్స్ సీజ్

**పాలకీడు, విశాలభారతి:** నేరేడు చర్ల మండల కేంద్రంలోని అన్ని హాస్పటల్స్ నియమ నిబంధనలు పాటించి నడిపించాలని,డాక్టర్స్ లేకుండా,ఫార్మసిస్ట్,ల్యాబ్ టెక్నీషియన్ లేకుండా హాస్పటల్స్ నడిపిస్తూ ఇన్ పేషంట్ లకు అనుమతులు లేకుండా ట్రీట్ మెంట్ చేస్తున్న,హాస్పటల్స్ ను సీజ్ చేసినట్టు ప్రాథమిక ఆరోగ్య అధికారిణి నాగిని తెలిపారు. కలెక్టర్, డిఎంహెచ్వో డాక్టర్ కోటాచలం ఆదేశానుసారం గురువారం నేరేడుచర్ల పట్టణంలోని అమ్మ హాస్పటల్, శ్రీ సాయి శ్రీనివాస్ హాస్పిటల్ ను నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగిని, సిహెచ్ఓ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్, నర్సయ్య సందర్శించి హాస్పిటల్స్ నిబంధనలు పాటించని రెండు హాస్పిటల్స్ చేసినట్లు తెలిపారు. హాస్పటల్ రిజిస్ట్రేషన్,ఫార్మసీ, ల్యాబ్ టెక్నీషియన్ ,డ్యూటీ డాక్టర్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ నియమ నిబంధనలు పాటించి నడిపించాలని, డాక్టర్స్ లేకుండా ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లేకుండా హాస్పటల్స్ నడిపిస్తూ ఇన్ పేషంట్ లకు అనుమతులు లేకుండా ట్రీట్ మెంట్ చేస్తున్న,హాస్పటల్స్ ను సీజ్ చేసినట్టు తెలిపారు.

# లయన్స్ క్లబ్ 39వ అధ్యక్షునిగా పసుల లక్ష్మారెడ్డి

- **ఈ నెల 31న ప్రమాణ స్వీకారోత్సవం**



**కల్వకుర్తి, విశాల భారతి** ఈనెల 31న లయన్స్ క్లబ్ 39వ అధ్యక్షునిగా 2024 2025 సంవత్సరానికిగాను పసుల లక్ష్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం తోడేటి చెన్నారెడ్డి గార్డెన్ లో సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా దోనాదుల మహేష్, కోశాధికారిగా గుజ్జరి నరసింహ, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా కే. గోవర్ధన్ రెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం. రాంరెడ్డి, తర్డ్ వైస్ ప్రెసిడెంట్ గా పి. వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా ఎంగలి బాలకృష్ణ, పిఆర్ఓ గా ఎంఏ. పాషా, టేమర్ గా బండేల రామచంద్రారెడ్డి, టైల్ ట్విస్టర్ గా డి. మోహన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ముఖ్య సలహాదారులుగా యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, సంపత్ కుమార్, ఎం. చంద్రశేఖర్, కరుణాకర్ రెడ్డి, ఎం. అంజయ్య, సునంద, బిక్షపతి, కే సత్యం, కే. చంద్రకాంత్ రెడ్డి, జి. రవికుమార్, టి. సురేందర్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు పిఆర్వో పాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫస్ట్ వైస్ గవర్నర్ లయన్ జి. మహేందర్ కుమార్ రెడ్డి, మాజీ గవర్నర్ రాజగోపాల్ రెడ్డి, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, మాస్టర్ ఆఫ్ సర్మని డాక్టర్ వి. దామోదర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు పాషా తెలిపారు. నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన లయన్స్ క్లబ్ సభ్యులను ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సహకారంతో లయన్స్ సేవలను విస్తృత పరుస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులందరూ విధిగా హాజరుకావాలని పాషా పేర్కొన్నారు.


# పసుపు బోర్డు ఏర్పాటు ఓ నాటకం

■ ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి డిమాండ్



**ఆర్మూర్, విశాల భారతి** ప్రధాన మంత్రి పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రకటన చేయించి బడ్జెట్లో పసుపు బోర్డుకు నిధులు కేటాయించకపోవడం దారుణమని కాంగ్రెస్ నాయకులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి విమర్శలు చేశారు. జిల్లా ఎంపీ అరవింద్, ఎంఎల్ఏ లు రాకేష్ రెడ్డి లు పసుపు బోర్డుకు నిధులు తీసుకురావడంలో విఫలం అయ్యారని అన్నారు. బడ్జెట్లో జిల్లా రైతులకు తీవ్ర నిరాశ కలిగించింది ,కావున దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ జిల్లా బీజేపీ నాయకులు ఎంపీ, ఎంఎల్ఏ లు బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతారని అసెంబ్లీ తో పాటు, పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే జిల్లా ప్రజలకు చేసింది గుండు సున్నా అని విమర్శించారు. ప్రజలు, రైతులు తిరుగుబాటు చేయకముందే బీజేపీ అగ్ర నాయకత్వం మీద ఎంపీ, ఎమ్మెల్యే ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు.






# విశాల భారతి ఎఫెక్ట్.. స్పందించిన ఇంచార్జ్ కలెక్టర్

■ అపరిశుభ్రంపై కలెక్టర్ సీరియస్
■ పత్రికల్లో వచ్చే కథనాలకు అధికారులు స్పందించాలని ఆదేశాలు
■ మున్సిపల్ అధికారుల తీరుపై అసహనం

**వనపర్తి, విశాల భారతి::** పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న ఓపెన్ ప్లాట్స్ అప"రిశుభ్రం"పై విశాల భారతి దినపత్రికలో సీజనల్ " ఓపెన్ సవాల్" అనే శీర్షిక ప్రచురించడంతో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగావార్ గురువారం స్పందించారు. మున్సిపాలిటీలలో, గ్రామాలలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన సమస్యగా ఓపెన్ ప్లాట్స్ లో అపరిశుభ్రత వాతావరణం నెలకొనడంతో మున్సిపల్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదో వార్డులో ఇంచార్జ్ కలెక్టర్ పర్యటించారు. ప్రధాన డ్రైనేజీని, ఓపెన్ ప్లాట్స్ లలో పిచ్చి మొక్కలు, మురుగునీరు తయారయ్యి దుర్వాసన వెదజల్లుతున్న సంఘటనలో ఆయన పరిశీలించారు. మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం పట్ల అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్లాట్ల యజమానులు ఓపెన్ ప్లాట్లు శుభ్రం చేయాలని, లేనిపక్షంలో ప్లాట్ల యజమానులకు జరిమానాలను విధించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ మైస పూర్ణచందర్ ను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

**సరైన పద్ధతిలో రికార్డులను మెయింటైజ్ చేయాలి:** మున్సిపాలిటీ శానిటేషన్ విభాగంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డిని ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ జవాన్లు సరైన పద్ధతిలో రికార్డులు లేకుండా నిర్వర్తించడం పట్ల మున్సిపల్ సిబ్బందిపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. జరిగిన తప్పిదాలు మళ్లీ పునరావృతమవుతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపెన్ ప్లాట్స్ లో అపరిశుభ్రతంగా ఉన్న ఖాళీ ప్రదేశాలలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడం వల్ల వివిధ రకాల కీటకాలు, దోమలు, ఈగలు, విష సర్పాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవద్దని మున్సిపల్ శాఖ పరమైన చర్యలు తప్పక తీసుకోవాలని సూచించారు. ఎవరి ప్లాట్ లలో వారే శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేయాలని లేని పక్షంలో భారీ స్థాయిలో జరిమానాలను విధించాలన్నారు.




# మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసుకుందాం

■ ఇంచార్జి ఝాన్సీరెడ్డి

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేవరుప్పుల మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని, ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన వారికీ పింఛన్లు గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని దేవరుప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్గిల్ వార్ సిల్వర్ జూబ్లీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

■ మాజీ సైనికుల జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి



**వనపర్తి, విశాల భారతి::** కార్గిల్ వార్ సిల్వర్ జూబ్లీ దినోత్సవాన్ని నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో ఘనంగా నిర్వహిద్దామని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. 3 మే 1999 నుంచి 26 జూలై 1999 మధ్యకాలంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి చొరబడిన ఉగ్రవాదులను భారత సైనికులు వీరోచితంగా పోరాడి ఎంతోమంది వీర మరణం చెంది, మరెంతో మంది తీవ్ర గాయాల పాలై చివరికి భారతదేశం నుంచి ఉగ్రవాదులు, తీవ్రవాదులను తుదముట్టించి వెనక్కి పంపిన దినంగా పాటిస్తూ వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా కార్గిల్ వార్ దినోత్సవాన్ని ప్రతి ఏటా మాజీ సైనికులు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. కార్గిల్ వార్ జరిగి 25 సంవత్సరాలు గడుస్తుండడంతో ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిపేందుకు మాజీ సైనికులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన మాజీ సైనికులు నేడు 10:30 గంటలకు రాజీవ్ చౌక్ కు చేరుకొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.



# అన్ని రకాల వర్గాలకు ఆమోదమయ్యే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

■ డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి** అన్ని రకాల వర్గాల ప్రజలకు ఆమోదమయ్యే బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ను ప్రవేశపెట్టామని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని, అన్ని రకాల ఆర్థిక కష్టాలున్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామంటే మన సమర్థతే కారణమన్నారు. సమాజంలో ఎవరినీ నిరాదరణకు గురికానివ్వమని చెప్పారు. పేదరిక నిర్మూలనే తమ లక్ష్యమని, పేదరికంలో ఉన్నవారిని గుర్తించి తోడ్పాటు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అందర్నీ పైకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని తెలిపారు. బడుగు బలహీనవర్గాల ప్రజా ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, ప్రజా పాలనలో ప్రజలందరూ సంతోషాలతో ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శుభ్రత పాటించాలి

**ఆర్మూర్, విశాల భారతి** విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ శుభ్రత పాటించాలని ఆర్మూర్ పుర కమిషనర్ రాజు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందువలన పట్టణంలోని మామిడిపల్లి ఏరియాలో కస్తూర్బా పాఠశాలను, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే వంటశాల గదులను పరిశీలించడం జరిగినది. భోజనాన్ని వేడివేడిగా పిల్లలకు అందించాలని కోరారు. మెడికల్ హెల్త్ ఆఫీసర్ మానసతో కమిషనర్ మాట్లాడి పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పూర్ణమౌళి, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, తదితరులు పాల్గొన్నారు.



# వనమహోత్సవంలో మొక్కలు నాటిన మాజీ ఎంపీపీ

**కరకగూడెం, విశాలభారతి:** మండలంలోని చిరుమళ్ళ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో గురువారం నాడు వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రేగా కాళిక హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని, భావితరాలకు మనమిచ్చే ఆస్తి స్వచ్ఛమైన పర్యావరణమే అని వారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్కని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ దేవ వర కుమార్, స్కూల్ హెచ్ఎం జగన్, చిరుమల్ల మాజీ సర్పంచ్ పాయం నరసింహారావు, సెక్రెటరీలు రామకృష్ణ, రవి, మారుతీ, పాల్గొన్నారు.



# పీడీయస్యూ దంతాలపల్లి మండల కమిటీ ఎన్నిక

**దంతాలపల్లి, విశాలభారతి:** పిడిఎస్యు దంతాలపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా బాదవత్ నరేష్,కార్యదర్శిగా కేలోత్ ప్రశాంత్,ఉపాధ్యక్షునిగా సురేష్,సహాయ కార్యదర్శిగా అనిల్,కోశాధికారిగా రాజు కమిటీ సభ్యులుగా అరుణ్ మహేష్,శ్రీరామ్,స్వామి,రవి,యాకూబ్,రమేష్ లను తొర్రూరు డివిజన్ కార్యదర్శి గౌడిశాల మనోజ్ ని యమించడం జరిగింది. సందర్భంగా ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,పీజు రీయంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. టీచర్ ల బదిలీ ప్రక్రియ ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేసి మిగిలిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జార్జిరెడ్డి ఆశయసాధనకై నిరంతరం పోరాడుతామని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేదే జార్జ్ రెడ్డి ఆశయం దాన్ని నెరవేర్చే వారధిగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉడత వేణు, వెలిశాల సిద్దు విద్యార్థులు అనిల్,శ్రావణ్,రమేష్, నవీన్,సుమంత్,అరవింద్, వంశీ,వెంకటేష్,తేజ, వేణు తదితరులు పాల్గొన్నారు.



# పేకాటరాయుళ్ళను పట్టుకున్న ఎస్సై సృజన్ కుమార్

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం చిన్నమాడురు గ్రామములో ఊరు బయట ముగ్గురు వ్యక్తులు పేకాట అడుచుండగా దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి 5750 రూపాయలు, 2 ఫోన్ లు వారి వద్ద పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక మీద దేవరుప్పుల మండల పరిధిలో ఇటువంటి కార్యకలాపాలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్యామ్, యాకేష్ పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి

**వనపర్తి, విశాల భారతి::** మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం వనపర్తి, పాన్గల్ మండలాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. గోప్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే గ్రామంలో నర్సరీని సందర్శించి వన మహోత్సవ కార్యక్రమానికి ఉపయోగిస్తున్న మొక్కలను పరిశీలించారు. రేమద్దుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఆయన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించడమే కాకుండా విద్యార్థులతో ముచ్చటించారు. బోధిస్తున్న మాధ్యమం పై వివరాలు తెలుసుకొని విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం పాన్గల్ మండలంలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఎంతమంది ఒ.పి లు వచ్చారు అనేది రిజిస్టర్ లు పరిశీలించారు. పి హెచ్ సి లో ఉన్న మందుల నిలువలు, సమస్యల పై ఆరా తీశారు. పానగల్ తహసిల్దార్ కార్యాలయంలో సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారం పై వివరాలు తీసుకున్నారు. త్వరగా పరిష్కరించి ఆర్డీఓ లాగిన్ కు పంపించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, పానగల్ తహసిల్దార్, ఎంపీడీఓ తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.




# టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు

**వనపర్తి, విశాల భారతి::** వనపర్తి జిల్లా కేంద్రంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నందు నాన్ టీచింగ్, గెస్ట్ టీచింగ్ , గెస్ట్ పిఈటీ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ, ఎక్స్ అఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఈనెల 31 వరకు గడువున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టులకు వారి అర్హతలతో పాటు డెమో నిర్వహించి, జిల్లా స్థాయి కమిటీ నియమించబడుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.




# నెన్నెల పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి భాస్కర్

**బెల్లంపల్లి, విశాల భారతి** మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్ నెన్నెల పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో డిసిపితో పాటు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్శనలో భాగంగా డిసిపి పోలీస్ స్టేషన్లో ఉన్న అన్ని రికార్డుల ను తనిఖీ చేయడం జరిగింది. రిసెప్షన్ ఆఫీసర్ విధుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించండి

■ ప్రజల నుండి సంతకాల సేకరణ సిపిఐ

**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం పట్టణంలోని శివారు కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ అన్నారు. గురువారం సిపిఐ ప్రతినిధి బృందంతో కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరి పరివాహక కాలనీలో జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పర్యటించారని, ఆ సమయంలో ప్రజలు అనేక సమస్యలు నాయన దృష్టికి తీసుకు వచ్చారని చెప్పారు. ఇందులో భాగంగా కాలనీలో డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు లేవని, అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తోందని తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారని స్పందించిన ఆయన కాలనీలో మౌలిక సదుపాయాల పరిష్కారం కోసం సిపిఐ పట్టణ బృందం గురువారం కాలనీలో పర్యటించింది. డ్రైనేజీ ఎక్కడ ఉంది ఎక్కడ వరకు అవసరం ఉన్నది. ఎన్ని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి అనేదానిపై ప్రజలతో మాట్లాడి పరిష్కారం కోసం సంతకాల సేకరణ చేసినట్లు చెప్పారు. సంతకాల సేకరణ చేసిన పత్రాలతో పాటు వినతి పత్రాలను తయారుచేసి గ్రామపంచాయతీ విద్యుత్ అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి పాటుపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కంభం మెట్టు శ్రీనివాస్, కవితకు సతీష్, కొక్కిరేణి అశోక్ కుమార్, రవి, శంకర్, భాస్కర్ రావు, విజయ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాకు దిగిన న్యాయవాదులు

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని అశాస్త్రీయమైన జీవో నెంబర్ 50ని రద్దు చేయాలని చౌటుప్పల్ బార అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు రెండవ రోజు చౌటుప్పల్ బారసోషియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సంబంధిత అధికారులు అందరికీ పోస్ట్ కార్డు పంపడం జరిగింది. ఈ సందర్భంగా బారసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండవ రెవిన్యూ డివిజన్ చౌటుప్పల్ అనీ ఏసీపి కార్యాలయం మున్సిపాలిటీ కేంద్రం జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కాబట్టి చౌటుప్పల్ సబ్ కోర్ట్ ఏర్పాటు చేసి కక్షిదారులకు మరింత చేరువలో న్యాయవ్యవస్థ ఉండాలని అన్నారు. కావున సబ్ కోర్ట్ ని చౌటుప్పల్ ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు, న్యాయవాదులకు అధికారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. జీవో నెంబర్ 50 రామన్నపేటలో సబ్ కోర్ట్ ని ఏర్పాటు చేస్తూ వెలుబడిన జీవోని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. 60% కేసులు



ఉన్న చౌటుప్పల్ జురడిక్షనీ కాదు అని 40 శాతం కేసులు ఉన్నటువంటి రామన్నపేట కోర్టుకి సబ్ కోర్ట్ ని ఏర్పాటు చేయడం వల్ల చౌటుప్పల్ కి అన్యాయం జరిగిందని వాపోయారు. చౌటుప్పల్లో సబ్ కోర్ట్ ను ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపినారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్,ట్రెజరర్ పీ మైపాల్ రెడ్డి, ఎగ్జిట్ కమిటీ సభ్యులు జై శేఖర్, జె శ్రీశైలం, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తి రెడ్డి, ఎలమోని శ్రీనివాస్,తడక మోహన్, బాల్యం వెంకట చలపతి, పి బిక్షమయ్య, వాకటి నరసింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, డి శ్రీశైలం, పాల పరమేష్,ఎండి ఖయ్యూం పాషా, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత సర్కిల్ ఇన్స్పెక్టర్ మృతి

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండల కేంద్రంకు చెందిన విశ్రాంత సిఐ సయ్యద్ అహ్మద్ అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు సన్నిహితులు తెలిపారు. గత కొన్ని రోజుల నుండి తీవ్ర అనారోగ్యం పాలై హైదరాబాదులో చికిత్స పొందుతూ మరణించాడు. ఆయన గతంలో నిజం సాగర్, కామారెడ్డి, టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత సీఐగా పదోన్నతి పొంది రిటైర్డ్ అయ్యారు. ఆయన మృతి పట్ల పోలీసులు, సన్నిహితులు సంతాపం వ్యక్తం చేశారు.



## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టుల

■ భారతీయ జనతా పార్టీ నాయకులు

**చింతపల్లి, విశాల భారతి** జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి, నిరుద్యోగ భృతి చెల్లించాలి, గ్రూప్ 2 పోస్టు పెంచాలి, గ్రూప్ 1లో 1:100 క్వాలిఫై చేయాలి, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి అని అసెంబ్లీ ముట్టడికి పిలుపు సమాచారంతో చింతపల్లి మండలంలోని బీజేవైఎం, బిజెపి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూనిరుద్యోగుల సమస్యల పరిష్కరిస్తాము నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని నమ్మబలికి ఉచిత హామీల పేరుతో యువతను ఇటు తెలంగాణ ప్రజలను మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి గుర్తుంచుకో తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ పోరాటాలను అక్రమ అరెస్టులతోటి నిలువరించాలనే మూర్ఖపు ఆలోచన అరిచేతుతో సూర్యుని ఆపడం లాంటిదే తెలంగాణలో నిరుద్యోగులకు న్యాయం చేసే వరకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నిరుద్యోగుల పక్షాన పోరాటానికి సిద్ధమని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ , గజ్జె అభినవ్ , కుందేళ్ళ శ్రీశైలం , ముగిలమోని మల్లేష్, ముగిలమోని రవి, పాలకుల రాజు, గడ్డి మహేందర్ ఉన్నారు.



## వేముల నరేష్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**శాలిగౌరారం, విశాలభారతి:** ఊట్కూరు గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు వేముల నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా గురువారం ఊట్కూరు గ్రామంలో కళాకారులు, ఉద్యమ సహచరులు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సభలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు ,బత్తుల లక్ష్మారెడ్డి నరేష్ చిత్రపటానికి నివాళీలు అర్పించారు.ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ వీరులారా మీకు ఎర్ర ఎర్ర దండాలు పాద పాదనా పరి పరి దండాలు అంటూ పాట పాడి కళాకారులకు నివాళులు అర్పించారు. నరేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సాయి చంద్ భార్య రజిని మాట్లాడుతూ సమాజంలో మార్పును కోరుకునే వాళ్లే కళాకారులని కళాకారులు ఉండేళ్ల బ్రతాకాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన నరేష్ మరణం తీరనిలోటని నరేష్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఊట్కూరు కు గొప్ప పోరట చరిత్ర ఉంది, ఊరు ఎటువైపు పోతున్నదో ఆలోచన చేయాలని సూచించారు. గౌరవాలు,మర్యాదలు లేకుండా చేస్తున్నారు. నరేష్ చావు ఎందుకు చనిపోయాపు అంటే ఎము చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇంటికి ఒక చరిత్ర ఉంది.ఎదుగుతున్న యువకులు ఆలోచన చేయాలి.ప్రతి కుటుంబానికి అండగా ఉంటాము.యణాల మల్లారెడ్డి ఊట్కూరు కు గొప్ప పేరు తీసుకువచ్చారు.ఆ పేరును కాపాడుకోవాలని అన్నారు. సభలో ఏపూరి సోమన్న నరేష్ పిల్లలకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మధు, డేవిడ్, కళాకారులు వేముల పుష్ప,గిద్దె రామనర్సయ్య, సుక్క, నిర్మల,వసంత, చింతల యాదగిరి, మద్దెల సందీప్, ఎర్ర సూర్యం, అన్నెబొయిన సుధాకర్,వేముల గోపీనాథ్, కుర్ర లింగయ్య, పాకాల సతీష్ , వేణు, పాల్గొన్నారు.

## చేనేత పురస్కారానికి ఎంపికైన ముఖేష్

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని ఎల్లంబావి గ్రామానికి చెందిన కర్నాటి ముఖేష్ పకృతి సిద్ధ రంగులతో తయారుచేసిన చీరను జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ముఖేష్ నివాసానికి సమాచార హక్కు రక్షణ చట్టం2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామ వాసుకి రావడం గర్వకారణం అని భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని అయన ఒక ప్రకటనలో కోరారు.





## మహిళను హత్య చేసిన నిందితుడి అరెస్ట్

**బెల్లంపల్లి, విశాల భారతి** కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడితండా గ్రామంలో అజ్మీర నీల అనే మహిళను హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ శశిధర్ రెడ్డి గురువారం తెలిపారు. మృతురాలు తన భర్త చనిపోవడంతో గత 15 ఏళ్లుగా రవి అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. రవి స్నేహితుడు కుడిమెత అంబారావు తన కోరికలు తీర్చమని వెంటపడుతుండడంతో ఆమె నిరాకరించడంతో గొంతు నులిమి హత్య చేసినట్లు వివరించారు.

## యువకులు గ్రామలలో గస్తీ నిర్వహించాలి

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్, డోంకేశ్వర్ మండలల్లోని యువకులు, ప్రజలు గస్తీ నిర్వహించాలి అని నందిపేట్ ఎస్సై జి. రాహుల్ తెలిపారు. నందిపేట్ మండలంలో వెల్మల్ గ్రామంలో దొంగతనం జరిగిన సంగతి తెలిసిందే. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ యువకులు గస్తీ తిరిగి గ్రామాలలోకి ఎవరైనా అపరచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం తెలుపాలి అన్నారు. అదేవిధంగా వేరే గ్రామానికి వెళ్లాల్సి వస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి. తాళం కనబడకుండా వేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 8712659861ఈ నెంబర్ కు సంప్రదించాలి అని అన్నారు.






## ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాగిరి మల్లేష్ ఎన్నిక

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాగిరి మల్లేష్ ను బుధవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఫోటోగ్రాఫర్ వృత్తి ఎంతో నైపుణ్యంతో చేస్తే సంఘంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. మండల అసోసియేషన్ సభ్యులకు ఏ చిన్న కష్టం వచ్చినా ముందుండి తన వంతు సమస్య తీరేంతవరకు అంత వరకు ఉంటానని అన్నారు. ఫోటోగ్రాఫర్ జీవితాలు చిన్నాభిన్నమవుతున్న పెరుగుతున్న రేట్లకు తట్టుకొని సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాచమల్ల సంతోష్, కోశాధికారి తాళ్లపల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్, గౌరవ అధ్యక్షులు చిలువేరు వెంకన్న, జంపాల అశోక్, రాంపాక రామలింగం తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ నీటితో ఉమ్మడి నల్లగొండ జిల్లా చెరువులను నింపాలి

■ సిపిఐ నాయుడు డిమాండ్

**పాలకీడు విశాల భారతి రిపోర్టర్** సాగర్ నీటితో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చెరువులను నింపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కోరారు. గురువారం నాడు ఆయన పాలక వీడు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ అనుబంధ ప్రజా సంఘాల బాధ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... గతంలో అధికారములో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండూ కూడా నల్లగొండ జిల్లా ప్రజానీకానికి అన్యాయం చేస్తూనే ఉన్నాయని నల్లగొండ జిల్లాను దాటి సాగర్ నీరు ఖమ్మం జిల్లాకు తలలించుకుపోతుంటే నాడు నేడు ప్రజా ప్రతినిధులు అధికారులు చోద్యం చూస్తూ నిలబడ్డారే తప్ప ఒక్క మాట మాట్లాడలేకపోవడం విడ్డూరంగాను.,బాధాకరంగాను ఉన్నదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. శ్రీశైలం డ్యామ్ కు రోజుకు లక్షల క్యూసెక్కులు వచ్చి చేరుతుందని ఆ నీరు అంతా మరికొద్ది రోజుల్లో నాగార్జున సాగర్ జలాశయానికి చేరుతుందని ప్రభుత్వాలకు తెలిసినా కేవలం ఖమ్మం జిల్లా ప్రజల అవసరాలు మాత్రమే గుర్తించి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల,, రైతుల,,వ్యవసాయ కార్మికుల నోట్లో మట్టి కొట్టేందుకు పాలకవర్గాలు తీవ్రంగా శ్రమించడం అత్యంత నీచమైన వ్యవహారం అని అన్నారు. అందువల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు మౌనం వీడి తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నల్లగొండ జిల్లాకు అన్యాయం చేయకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట ఏవైయఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వ్య. కా, సం. జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఉన్నారు.



## పోలీస్ స్టేషన్లను పరిశీలించిన కమిషనర్

■ కమిషనర్ సుధీర్ బాబు

**విశాలభారతి, హైదరాబాద్:** కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లను కమిషనర్ సుధీర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను ఆయన సమీక్షించారు. అనంతరం స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీలను పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.





## ఛలో ఢిల్లీ కరపత్రాల విడుదల

■ ఎంఆర్ పిఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాల భారతి** ఎంఆర్ పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో ఎంఆర్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు మహంకాళి విష్ణు మాదిగ అధ్యక్షతన ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్ మాదిగ,ఎంఆర్ పిఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు మేడ స్వామి మాదిగలు కలసి ఛలో ఢిల్లీ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల కమిటీ నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది

■ మండలం కాంగ్రెస్ యువ నాయకుడు

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి మండల యువ నాయకుడు గోవింద్ యాదగిరి గురువారం యాచారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. రైతులను అదుకొవడానికి రుణ మాఫీ చేయడానికి కృషి చేస్తుందని అన్నారు. రైతులకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. అర్హులైన వారందరికి రైతు రుణమాఫీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలన్నింటి నెరవేర్చడానికి కృషి చేస్తుందన్నారు. అందరు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించి



అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.



# ఘనంగా వనమహోత్సవం కార్యక్రమము

**చింతపల్లి విశాల భారతి** వనమహోత్సవం కార్యక్రమములో భాగంగా హారిజనాపురం ప్రాథమిక పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి ఎం.పద్మ ఆధ్వర్యములో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రదానో పాధ్యాయులు సీహెచ్. శేషు సార్, గ్రామపంచాయితీ సిబ్బంది.బి.శ్రీనయ్య, జె సురేష్, కె .సుగుణ, కె.ఎల్లయ్య,వివొఏ సి హెచ్.శ్రీలత,అషావర్కర్ సీహెచ్ జ్యోతీ తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ బంగారు మైసమ్మ బోనాల ఏర్పాట్ల పరిశీలన

**బోడుప్పల్, విశాలభారతి:** ఈ నెల 28 ఆదివారం బోడుప్పల్ కార్పొరేషన్ లో నిర్వహించే బంగారు మైసమ్మ బోనాల ఏర్పాట్లను గురువారం నాడు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డిల అధ్వర్యంలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ

**కూకట్ పల్లి, విశాలభారతి:**అన్ని దానాలల్లో విద్యా దానం గొప్పదని, పేద విద్యార్థులకు అవసరమైన సహాయం చేయడం అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కబీర్ నగర్ కు చెందిన రమేష్ అయ్యంగార్, శివ రామాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తక పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. అనంతరం 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు షూస్ సాక్స్ లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్ట పడి కాకుకుండ ఇష్ట పడి చదవాలన్నారు .ఆర్థిక కారణాలతో ఏ పేద విద్యార్థి చదువు మానకూడదు అన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తూము వేణు, రాఘవేంద్ర, సతీష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, బుచ్చన్న, ఆనంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మలేషియా శాంతి సదస్సుకు ప్రో.రాజేష్ కుమార్

- క్రీడల ద్వారానే ప్రపంచ శాంతి



**సికింద్రాబాద్ ,విశాలభారతి:**ఈనెల 26 నుండి 28 వరకు మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరగనున్న శాంతి కోసం అంతర్జాతీయ క్రీడా సదస్సులో డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ డెరైక్టర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ పాల్గొననున్నారు. ప్రో.రాజేష్ కుమార్ " ప్రదర్శన శాంతి కోసం క్రీడలు " అనే అంశంపై మాట్లాడనున్నారు.గతంలో అయిన లండన్, జపాన్, చైనా, వియత్నాం, థాయిలాండ్, టర్కీ, ఫిలిప్పీన్స్, శ్రీలంక తదితర దేశాల్లో జరిగిన అనేక క్రీడా సదస్సుల్లో పాల్గొనని ప్రసంగించారు.క్రీడల ద్వారానే ప్రపంచ శాంతి అని ,దేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుదన్నారు.పలువురు ప్రో.రాజేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# హైదరాబాద్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి ముజీబ్ బదిలీ

- పూల బోకేతో ఆహ్వానించిన రిజిస్టర్

**విశాలభారతి,హైదరాబాద్ :**టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుసేని (ముజీబ్) వల్లభ నగర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుంచి రిజిస్ట్రేషన్ ఆఫీస్, హైదరాబాద్ జిల్లాకి బదిలీ అయ్యారు. ఆ శుభ సందర్భంలో హైదరాబాద్ జిల్లా రిజిస్టర్ వల్లి సుబ్బలక్ష్మి పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు కేఆర్ రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్ మరియు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని సాధారణ బదిలీ ప్రక్రియ సందర్భంగా బదిలీ అయిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.





# ఎడతెరపిలేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కొంగరకలాన్ లో పర్యటించిన మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు
- శిథిలావస్థలో ఉన్న 17 ఇండ్లకు నోటీసులు
- ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**ఎడతెరపి లేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సూచించారు. గురువారం ఆదిభట్లలోని పలు వార్డుల్లో అధికారులతో కలిసి చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పర్యవేక్షించారు. ఇండ్ల మధ్యలో ఉన్న మురికి, చెత్తా, చెదారాన్ని సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసురు వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండే వారు కూడా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలందరూ కూడా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా సహకరించాలన్నారు. కొంగరకలాన్ గ్రామంలోని ప్రధాన కూడలిలో చౌరస్తాలలో రోడ్లపై ఉన్న వర్షపు నీటి వలన ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున నీటిని తొలగించాలని వాటికి కావాల్సిన మ్యాన్ వాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కొంగరకలాన్ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న 17 ఇండ్లను గుర్తించి ఇంటి యజమానులకు నోటీసులు అందించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న తాగు నీటి సమస్యను , టాయిలెట్స్ సమస్యను పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లను త్వరలో చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, గోపగల్ల మహేందర్, కోల నాగేష్ నాయక్ అధికారులు ఏఈ వీరాంజనేయులు, అభిబాబిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పిర్జాదిగూడ కార్పొరేషన్‌లో అవిశ్వాసం

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో అవిశ్వాసానికి కలెక్టర్ గౌతమ్ ఆగస్టు 9న అవిశ్వాసానికి డేట్ ను ఖరారు చేశారు. కాంగ్రెస్ ఖాతాలోకి మరో పెద్ద కార్పొరేషన్ చేరనున్నట్లు సమాచారం. దీంతో గత కొన్ని నెలలుగా పీర్జాదిగూడలో దోబూచులాడుతున్న అవిశ్వాసానికి వచ్చే నెల వేదికకానుంది. ఎత్తుకు పై ఎత్తులతో రసవత్తరంగా ఎన్నో ఒడిదోడుకుల మధ్య కార్పొరేషన్ లో మేయర్ పీఠం కాంగ్రెస్ వశం కానుందా?. ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు టూర్ లో ఉన్నారు. ఆగస్టు 9 నాడే డైరెక్ట్ గా కార్యాలయానికి చేరుకొనున్నారని విశ్వసనీయ సమాచారం. దీంతో కాంగ్రెస్ ఖాతాలోకి మరో కార్పొరేషన్ చేరానుంది. ఇప్పుడు మేయర్ గా అమర్ సింగ్ కు అన్ని మార్గాలు అనుకూలంగా ఉన్నట్టే అని నాయకులు అంటున్నారు



# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి,విశాల భారతి:**తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా బోనాల పండుగ ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి లోని గ్రామ దేవత ఏడు గుడిల పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి రాజేశ్వరరావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీర్వాదంతో ప్రతి ఏటా కుటుంబ సమేతంగా ఒడి బియ్యం బోనం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం రాజేశ్వరరావు దంపతులను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

- ప్రధానోపాధ్యాయుడు ఏవీఆర్ శాస్త్రి
- పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీఆర్ శాస్త్రి అన్నారు. పాఠశాల నుండి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. యాచారం మండలంలోని నందివనపర్తి పాఠశాల నుండి బదిలీయైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పరమేష్, బోజయ్య, మురలీధర్, అజయ్ రాథోడ్, మల్లీశ్వరీ లను ఘనంగా సన్మానించారు. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో బదిలీ చాలా సర్వ సాధారణ మన్నారు. అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. బావి భారతం ఎలా ఉంటుందో నేటి ఉపాధ్యాయులను చూసి అంచనా వేయొచ్చన్నారు. అనంతరం బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి ఉపాధ్యాయులను సన్మానించారు. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల ఉపాధ్యాయులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నూతనంగా పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం తెలిపారు. నందివనపర్తి పాఠశాల అభివృద్ధికి తమ ట్రస్ట్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారులతో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన

**కూకట్ పల్లి,విశాల భారతి:** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో నాలుగు స్తంభాలు వంగిపోయి పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో హుటాహుటిన ఏడిఈ సూర్య ప్రకాష్,ఏఈ మౌనిక లతో కలిసి నేతాజీ కాలనీలలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. అత్యవసర వర్క్ కింద అనుమతి తీసుకొని నాలుగు స్తంభాలు త్వరగా వేయాల్సిందిగా కోరారు. త్వరలో కరెంట్ స్తంభాలు వేస్తామని ఏడిఇ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నేతాజీ కాలనీ జనరల్ సెక్రెటరీ రాంనర్సయ్య కృష్ణ చారి, స్వామి ఎల్వినాయుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వర్షా కాలంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

- జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**వర్షాకాలం నేపథ్యంలో ముంపు ముప్పుతో పాటు పరిసరాల పరిశుభ్రత విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అత్యంత పకడ్బందీగా పని చేయాలని శేరిలింగంపల్లి జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.అతి ప్రధానంగా అంటు వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.జోన్ పరిధిలోని మల్కం చెరువు, శిల్పారామం రోడ్డు, రోడ్ నంబర్ 45 , కొత్తగూడ కూడలి, గచ్చిబౌలి, బయోడైవర్సిటీ ప్రాంతాలలో అధికారులతో కలిసి జడ్సీ ఉపేందర్‌రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వరద నీరు నిలిచే ప్రాంతాలను, సెంట్రల్ మీడియాలో పచ్చదనం, నూతన మ్యాన్ హోల్స్, పారిశుధ్య చర్యలను ఆయన పరిశీలించారు. అనంతరం జడ్సీ మాట్లాడుతూ వరద నీరు అధికంగా నిలిచే ప్రాంతాలలో నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రెండు ప్రాంతాలలో అంతర్గత ట్యాంకుల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. ఐటీ ప్రాంతమైనందున సెంట్రల్ మీడియాలో పచ్చదనాన్ని మరింతగా పెంపొందించాలని , కొత్త రకం మొక్కలతో మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని జడ్సీ ఆదేశించారు. మురుగు నీరు నిలకుండా చర్యలు చేపట్టాలని, రోజువారీ పారిశుద్ధ్య పనులు పూర్తయిన వెంటనే వ్యర్థాలు, చెత్తను తరలించాలని, రహదారుల పక్కన ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకూడదన్నారు. వర్షాకాలం ముగిసే వరకు ఆయా విభాగాలు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్, ప్రజారోగ్యానికి ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. సిబ్బంది పనితీరును అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షించాలని, విధులలో ఎటువంటి నిర్లక్ష్యం , అలసత్వం వహించకుండా చూడాలన్నారు. జోన్ పరిధిలోని ప్రధాన కూడళ్లని పరిశుభ్రతకు కేరాఫ్‌గా నిలవాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, విక్రం, ఈఈ శ్రీనివాస్, డీఈ శిరీష, వైద్యాధికారి డాక్టర్ నగేష్, డిప్యూటీ ఈఈలు, ఏఈలు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలలో ద్వితీయ బహుమతి గెలుచుకున్న అక్షిత



**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ కు చెందిన వాగ్మారే అక్షిత రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలలో ద్వితీయ బహుమతి గెలుచుకొని ప్రతిభ చాటింది. ఇటీవల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ యోగ సెంటర్లో జాతీయ భద్రతా మండలి, తెలంగాణ పరిశ్రమల భద్రత విభాగం నిర్వహించిన ఈ పోటీలలో పని సమయంలో భద్రత, ఆరోగ్యం ఆనే అంశంపై అక్షిత వేసిన చిత్రపటం ద్వితీయ బహుమతికి ఎంపికైంది. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ పీఎంసి కేంద్రీయ విద్యాలయంలో ఏడవ తరగతి చదువుతున్న అక్షిత ఈ విజయం సాధించడంతో పాఠశాల యజమాన్యం అక్షితను అభినందించింది. కాగా హైదరాబాద్ రవీంద్రభారతిలో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చేతుల మీదుగా అక్షిత ఈ బహుమతి అందుకుంది.

# మారుతి సుజుకి సూపర్ క్యారి సీఎన్జి వాహనం లాంచ్





**ఎల్బీనగర్, విశాలభారతి:**నగరంలో మారుతి సుజుకి సూపర్ క్యారి సీఎన్జి వాహనాన్ని వనస్థలిపురం బ్రాంచ్ లో గురువారం నాడు మారుతి టీ యస్ఎం రామకృష్ణ పాండే రోడ్డు షో నీ ప్రారంభించి వాహనదారులకు సీఎన్ జి వాహనం పై అవగాహన కలిపించడంతో పాటు సీఎన్ జి వాహనాన్ని నడపడం ద్వారా ఒక కిలోమీటర్ కి 3 రూపాయలు ఖర్చు మాత్రమే అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరుణ్ మోటార్స్ సంస్థ నుంచి జనరల్ మేనేజర్ అమీరుఉద్దీన్ , సేల్స్ మేనేజర్ రాఘవేందర్, నరేందర్, యాదగిరి, టీమ్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సీ సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడంపై హర్షం

- ఎఐఎవైయస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు
- కర్క నాగరాజు



**కూకట్ పల్లి,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టీవిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో షెడ్యూల్ క్యాస్ట్ కు 33వేల 124కోట్లు కేటాహించినందుకు గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్క నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ ద్వారా నిరుద్యోగులకు, చిన్న వ్యాపారస్తులకు, పేదవారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటదని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎస్సీ నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.




## ఆగస్టు 22న 'ఇంద్ర' గ్రాండ్ రీరిలీజ్

అశ్వనీ దత్ వైజయంతి మూవీస్ 50 గోల్డెన్ ఇయర్స్ ని సెలబ్రేట్ చేస్తూ, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్ట్ 22న బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఇంద్ర' గ్రాండ్ రీ-రిలీజ్ కానుంది. బి గోపాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విడుదలై 22 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇంద్ర 2002లో జూలై 24న విడుదలై ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. అంతేకాదు అత్యధిక వసూళ్లు సాధించిన సౌత్ ఇండియన్ సినిమాగా నిలిచింది. ఇంద్ర చిత్రం మూడు నంది అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డులను గెలుచుకుంది. చిరంజీవి ఉత్తమ నటుడిగా నంది అవార్డు, తెలుగు ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు రెండింటినీ గెలుచుకున్నారు. చిరంజీవితో వైజయంతీ మూవీస్ అనేక బ్లాక్‌బస్టర్‌లను అందించింది. ఇంద్ర బ్యానర్‌కు మోస్ట్ మెమరబుల్ మూవీ. ఈ చిత్రానికి VSR స్వామి సినిమాటోగ్రఫీ అందించగా, మణి శర్మ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించారు.

## అప్పుడు విజయ్‌ని చూసి భయపడ్డా: రష్మిక మందన్న

సినీ ఇండస్ట్రీలో కొన్ని హీరో హీరోయిన్లు కాంబినేషన్లు ఎవర్ గ్రీన్ అనే చెప్పాలి. ఆన్ స్క్రీన్ పై తమ ఫేవరెట్ పెయిర్స్ ను చూసి అనేక మంది మురిసిపోతుంటారు. ఆ కాంబోస్ మళ్లీ ఎప్పుడు రిపీట్ అవుతాయని ఎదురుచూస్తుంటారు. అలాంటి పెయిర్స్ టాలీవుడ్ లో చాలానే ఉన్నాయి. అందులో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబినేషన్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న. వీరిద్దరినీ సిల్వర్ స్క్రీన్ పై మళ్లీ మళ్లీ చూడాలని కోరుకుంటారు ఫ్యాన్స్. గీత గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల్లో జోడీగా నటించిన విజయ్, రష్మిక.. తమ కెమిస్ట్రీతో సినీ ప్రియులను మెస్మరైజ్ చేశారు. పరశురామ్ తెరకెక్కించిన గీత గోవిందం మూవీ సూపర్ హిట్ గా నిలిచి.. మంచి వసూళ్లను రాబట్టింది. డియర్ కామ్రేడ్ మిక్స్ డ్ టాక్ అందుకుంది. అయితే గీత గోవిందం సినిమా నుంచి విజయ్, రష్మిక ఫ్రెండ్ షిప్ కొనసాగుతూనే ఉంది. ఇద్దరూ ప్రేమలో ఉన్నారని, అప్పడప్పుడు వెకేషన్స్ కు వెళ్తుంటారని వార్తలు వస్తుంటాయి. ఈ విషయంపై విజయ్, రష్మిక ఇప్పటికే పలుమార్లు క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తాము బెస్ట్ ఫ్రెండ్స్ అని తెలిపారు. అయితే ఇప్పుడు విజయ్ పై రష్మిక చేసిన లేటెస్ట్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాాయి. గీత గోవిందం సినిమా సెట్స్ లో విజయ్ ను తొలిసారి చూసి భయపడ్డానని తెలిపింది రష్మిక. ఆ సినిమా టైమ్ లో తన అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకుంది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కొత్త వ్యక్తులతో అంత త్వరగా తాను కలవలేనని తెలిపింది రష్మిక. వారితో మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడతానని చెప్పింది. అందుకే గీతా గోవిందం మూవీ సమయంలో ఫస్ట్ టైమ్ విజయ్ తో కలిసి యాక్ట్ చేసేందుకు భయపడ్డానని గుర్తు చేసుకుంది రష్మిక. కానీ ఆయన చాలా కూల్ పర్సన్ అంటూ కొనియాడింది. విజయ్ వ్యక్తిత్వం అర్థమయ్యాక ఇద్దరం బెస్ట్ ఫ్రెండ్స్ గా మారిపోయామని పేర్కొంది. విజయ్ తో కలిసి నటించడం చాలా ఈజీ అని చెప్పింది రష్మిక. ఆయన సెట్స్ లో ఉంటే.. మూవీ షూటింగ్ సాఫీగా సాగిపోతుందని తెలిపింది. సెట్స్ అంతా పాజిటివ్ గా ఉంటుందని వెల్లడించింది. అందరిలో కూడా స్పెషల్ పాజిటివ్ ఎనర్జీ నింపుతాడని పేర్కొంది. మరోసారి స్క్రీన్ పై ఎప్పుడు కలిసి కనిపిస్తారన్న ప్రశ్నకు ఇప్పట్లో ఎలాంటి ప్లాన్స్ లేవని తెలిపింది. ప్రస్తుతం రష్మిక కామెంట్స్ అండ్ ఇంటర్వ్యూ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి.



## 'డబుల్ ఇస్మార్ట్' డబ్బింగ్ కంప్లీట్ చేసిన సంజయ్ దత్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఫస్ట్ టైం తెలుగులో ఫుల్ లెంత్ రోల్ పోషిస్తున్నారు. సంజయ్ దత్ తన వాయిస్ ని అందించడం ద్వారా అతని క్యారెక్టర్, మూవీకి పవర్ ఇచ్చారు. సంజయ్ దత్ తన పాత్రకు హిందీలో డబ్బింగ్ చెప్పారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి కావస్తుండగా, ప్రమోషనల్ యాక్టివిటీస్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మాస్ నుంచి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో రెండు పాటలు, టీజర్ భారీ అంచనాలు నెలకొల్పాయి. ఈ సినిమాలో మాస్, యాక్షన్, డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ డబుల్ డోస్ ఉంటుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం సమకూర్చారు. సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.



## నారా రోహిత్ బర్త్ డే స్పెషల్ 'సుందరకాండ' నుంచి పోస్టర్ రిలీజ్

హీరో నారా రోహిత్ ప్రస్తుతం వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తన ల్యాండ్‌మార్క్ 20వ చిత్రం 'సుందరకాండ' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (SPP) బ్యానర్‌పై సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి ఈ ఫన్ ఫిల్డ్ రోమ్‌కామ్‌ను నిర్మిస్తున్నారు. నారా రోహిత్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో నారా రోహిత్ ఇన్నోసెంట్ లుక్స్‌లో కూల్ డ్రెస్‌లో క్లాసీ, ఛార్మింగ్ గా కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ చాలా బ్యూటీఫుల్ గా కనిపిస్తోంది. "“No Two Love Stories Are The Same" అని పోస్టర్ పై ఉంది. సుందరకాండలో ప్రేమకథ చాలా కొత్తగా ఉంటుంది. పోస్టర్ ద్వారా రివిల్ చేసినట్లుగా ఈ చిత్రం టీజర్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. నారా రోహిత్ సరసన విర్తి వాఘని హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.





## ఆ విషయంలోనూ తమన్నా తగ్గేదేలే!

మిల్కీబ్యూటీ తమన్నా సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. హీరోయిన్ అవకాశాలతో పాటు, వచ్చిన ఏ చిన్న ఛాన్స్ కూడా వదులుకోవడం లేదు. అవసరం మేర గెస్ట్ అప్పి రియన్స్ ఇస్తుంది. ఐటం పాటల్లో సత్తా చాటుతుంది. భాషతో సంబంధం లేకుండా ఎక్కడ ఛాన్స్ ఉంటే? అక్కడ తమన్నా ఉంటుందని నిరూపిస్తుంది. మరోవైపు ఫిట్ నెస్ విషయంలోనే అమ్మడు అంతే కేరింగ్ తీసుకుంటుంది. నిత్యం వర్కౌట్లు, యోగా లాంటివి క్రమం తప్పకుండా చేస్తుంది. మిల్కీలో ఆమెరుపుకు అసలు కారణం అదేనన్న సంగతి తెలిసిందే. అలాగే అమ్మడు మంచి ఫుడీ అని కూడా తాజాగా రివీల్ చేసింది. గుల్బర్ బ్లాగ్స్ అనే ఇన్ స్టా పేజీని నెటి జనులతో పంచుకుంది. ఇందులో ఫుడ్ ఐటమ్ లు వెంట వెంటనే ఛేంజ్ అవుతుంటాయి. మోమున్, ఐస్ క్రీమ్స్, బర్గర్స్, చాక్లెట్స్, హాట డాగ్ ఇలా అన్నిరకాల పదార్థాలు ఉంటాయి. ఆకర్షణ మీ మైండ్ లో ఏం రన్ అవుతుందని ఎవరైనా అడిగితే? నేను ఇదే చెబుతానని ఫుడ్ పై తనకున్న ఆసక్తిని చెప్పకనే చెప్పింది. ఇది పూర్తిగా నిజమని కచ్చితంగా చెప్పింది. అలాగే ఫుడ్ విషయంలో ఏ మాత్రం రాజీపడనంది. ఫిట్ నెస్ కోసం ఇష్టమైన ఆహారం వదులుకోను. కడుపునిండా లాంగిచేస్తా. కానీ అందుకు తగ్గట్టు వ్యాయామం చేస్తా. క్యాలరీలు కరిగిస్తా. శాఖాహారం ఎక్కువగా తీసుకుంటానని, ఎక్కువగా మంచి నీళ్లు తాగుతానని తెలిపింది. ఇక తమన్నా సినిమాల విషయానికి వస్తే ఇటీవలే `బాక్` సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా తమిళ్ లో బాగానే ఆడింది. ఇందులో అమ్మడు ఇద్దరు పిల్లల తల్లిగా నటించింది. ఇంతవరకూ మామ్ పాత్రను తమన్నా పోషించలేదు. తొలిసారి ఆతరహా పాత్రలోనూ కనిపించి ముచ్చట తీర్చుకుంది. ప్రస్తుతం వేద, స్త్రీ-2, ఒదెల రైల్వేస్టేషన్-2 చిత్రాల్లో నటిస్తోంది. ఇవిగాక కొత్త ప్రాజెక్ట్ లు క్యూలో పెట్టింది.



## ఆకాష్ జగన్నాథ్‌గా పేరు మార్చుకున్న యంగ్ హీరో ఆకాష్ పూరి

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడిగా పలు సూపర్ హిట్ సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించారు ఆకాష్ పూరి. హీరోగా మారి ఆంధ్రా పోరి, మెహబూబా, రొమాంటిక్, చోర్ బజార్ వంటి విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ యంగ్ హీరో తన పేరు మార్చుకుంటున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఇకపై తన పేరును ఆకాష్ జగన్నాథ్ గా పెట్టుకుంటున్నట్లు ఆయన పోస్ట్ చేశారు. కంటెంట్ ఉన్న మంచి కథలతో ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారు ఆకాష్ జగన్నాథ్. త్వరలోనే ఆ సినిమాల వివరాలను ఆయన వెల్లడించనున్నారు. ఈ మధ్య ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ అనే క్లోత్ బ్రాండింగ్ కు అంబాసిడర్ గా వ్యవహరించారు ఆకాష్ జగన్నాథ్.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.